ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం




వార్త

మంగళవారం 30, సెప్టెంబర్ 2025 16 పేజీలు







# మోగిన స్థానిక ఎన్నికల.. నగారా

- రెండు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు
- మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు
- ఎంసీసీ నిబంధనలు ఉల్లంగిస్తే ఉపేక్షించేదు
- ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల ఆదేశం
- ఫ్లెక్సీలు తొలగింపు, గ్రామాల్లో ఎంసీసీ పక్కాగా అమలు చేస్తాం
- పోలీంగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు
- ఎన్నికల శిక్షణకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు
- రీ పోల్‌కు నో ఛాన్స్
- ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లు అనుదీప్, జితేష్ వీ.పాటిల్

**భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి :**ఉత్కంఠకు తెర పడింది ...! స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యింది ...! రెండు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ... మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధం అయ్యింది ..! స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధాన పార్టీలతో సహా, పలు పార్టీలు సన్నద్ధం అయ్యారు ...! ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేసేందుకు ఎన్నికల సంఘం కంకణబద్ధమైంది ..! ఈ మేరకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు సోమవారం ర్ట్రాషంలోని జిల్లా కలెక్టర్లందరితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు జారీ చేశారు..!

## కోడ్.. కూసింది

### తనిఖీలు షురూ...

### మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..!


2వ పేజీలో...


తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మెత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచే

ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ఎన్నికల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల నిర్వహణపై సోమవారం సాయంత్రం ఆమె జిల్లా కలెక్టర్లు, కమిషనర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే విడుదలయ్యిందని తెలిపారు. రెండు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు


2 లో..



వివరాలు లోపలి పేజీల్లో...




## సద్దుల బతుకమ్మ సందడి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బతుకమ్మల నిమజ్జనం కొరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు.





16 లో..


## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికలు

- కలెక్టర్ అనుదీప్
- "ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష
- ధాన్యం-పత్తి కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు
- అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 29:

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాల్సి ఉందిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, వానాకాలం ధాన్యం కొనుగోలు

## మోగిన స్థానిక సంస్థల నగారా..!

(మొదటి పేజీ తరువాయి..)

జరగనున్నాయని వివరించారు. షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికలు జరగబోయే ప్రాంతాల్లో ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. ఎంసిసి ఉల్లంఘనల విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని హెచ్చరిస్తూ, ఓటర్లను ప్రభావితం చేసే రీతిలో అర్బన్ ప్రాంతాల్లో, సోషల్ మీడియా ద్వారా కూడా తప్పులు చేస్తే ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో అధికారులు నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ .. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతాయని తెలిపారు. మొదటి దశలో 183 గ్రామాలు, రెండవ దశలో 196 గ్రామాలు, మూడవ దశలో 192 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయని వివరించారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించాల్సిందిగా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఎంసిసి నియమావళి అమలు పర్యవేక్షణ కోసం ప్రతి మండల పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్.ఎస్.టి) మరియు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్.ఎస్.టి) ఏర్పాటుచేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు స్వయంగా పరిశీలించి, అవసరమైన వసతులు ఉన్నాయో లేదో రిపోర్ట్ అందించాలని ఆయన ఆదేశించామని,ప్రతి రోజు రిపోర్టులు సకాలంలో అందేలా మండల స్థాయిలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం జిల్లాలో ఆరు డిస్ట్రిక్ట్ రిసీవింగ్ సెంటర్లు (డీఆర్‌సీలు) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, స్క్రుటినీ, గుర్తుల కేటాయింపు వంటి కీలక ప్రక్రియలను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు పూర్తి బాధ్యత వహిస్తారని, ఎన్నికల నిర్వహణ సమయంలో అధికారులు పూర్తిస్థాయి అవగాహనతో ముందుకు సాగాలని, పోలింగ్ రోజు విధులు సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా ఒక్క రీపోల్ కూడా జరగడానికి అవకాశం ఇవ్వబోమని,ఎన్నికల శిక్షణ కార్యక్రమాలకు హాజరుకాని సిబ్బందిపై వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయో పరిశీలించి, కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి రియల్‌టైమ్ మానిటరింగ్ జరిగేలా ప్రత్యేకంగా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు మండల స్థాయిలో ప్రత్యేకంగా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్నా తప్పనిసరిగా అనుమతి తీసుకునే విధంగా చర్యలు చేపడతామని వివరించారు.

అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మాట్లాడుతూ ... జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. మొదటి దశలో భద్రాచలం డివిజన్ 8 మండలాల్లోని 159 గ్రామపంచాయతీలో, రెండవ దశలో కొత్తగూడెం డివిజన్లోని ఏడు మండలాలు 156 గ్రామపంచాయతీలు, మూడవ దశలోని కొత్తగూడెం డివిజన్లోని మరో 156 పంచాయతీలకు మొత్తం 471 పంచాయతీ గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.

## కోడ్ కూసింది

ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. సోమవారం నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### సరైన పత్రాలు ఉంటేనే అనుమతి..

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

### అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు, ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# మళ్ళొచ్చేఏడు... మళ్ళీ రావమ్మా

**బతుకమ్మా.బతుకమ్మా.. మాతల్లి బతుకమ్మా**

**శివుని ముద్దుల గుమ్మ గౌరమ్మకు ఘనమైన వీడ్కోలు**

**అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు**

**పూల వనాలుగా పల్లెలు**

**ఆశ్వాపురం, ప్రభాతవార్త**

అశ్వాపురం మండల వ్యాప్తంగా ఈ నెల 21 వ తారీఖున ఎంగిలిపూవు బతుకమ్మ పండుగ తో మొదలైన బతుకమ్మ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మ తో ముగిసినాయి. మళ్ళొచ్చేఏడు మళ్ళీరావమ్మా అంటూ గౌరమ్మ కు ఘనమైన వీడ్కోలు పలికారు. ఈ తొమ్మిది రోజులు ఊరూవాడా బతుకమ్మ వేడుకలతో మురిసిపోయింది.ప్రధాన కూడళ్లలో,దేవాలయ ప్రాంగణాల్లో,శ్రీదేవి శరన్నవరాత్రుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ సంబురాలు హోరెత్తినాయి.పూలనే దేవతల రూపంలో కొలిచే తెలంగాణా సాంప్రదాయానికి,సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ. తీరొక్క పూలతో తీరుతీరుగా తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పేర్లుగా ,తొమ్మిది రకాలుగా కొలుస్తారు.ఎనిమిది రోజులు ఎనిమిది రకాలుగా గౌరమ్మను పూజించి చివరిరోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా గౌరీ దేవిని పూజిస్తారు. సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు యువతులు, పసి పిల్లల వయసు నుండి పండు ముసలి వరకు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో, బతుకమ్మలు పేర్చుకుని అందంగా బతుకమ్మలను అలంకరించుకొని. ఊరేగింపుగా బయలుదేరి బతుకమ్మలను ఒకచోట పెట్టుకుని, వాటి చుట్టూ తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రసిద్ధిగాంచిన బతుకమ్మ పాటల తోటి కోలాటాలు నృత్యాలతో ఆడి పాడారు. బతుకమ్మా..బతుకమ్మా...మాతల్లి బతుకమ్మా.ఓ పువ్వుల బొమ్మా శివుని ముద్దుల గుమ్మా.అని లయబద్ధమైన అడుగులు వేసుకొంటూ కొలిచారు. పూసిన చెట్టువమ్మా పూలగుట్టువమ్మా,బుట్టబొమ్మా,మాతల్లి గౌరమ్మా అంటూ పసుపు ముద్దలతో గౌరీ దేవి అమ్మవారిని తయారు చేసుకొని కుంకుమ బొట్టు అద్ది,అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను ప్రసాదంగా ఏర్పాటు చేసుకొని పూజించారు బతుకమ్మ పండుగ చివరి రోజు సందర్భంగా మహిళలు తంగేడు బంతి చామంతి బీకు పూలు తెంపి రంగులద్ది ఇంకా మిగిలిన స్థానిక పూలతో పెద్ద బతుకమ్మలను పేర్చుకొని ఊరేగింపుగా వస్తూ ఉంటే ఊరంతా పూల వనంలా మారిపోయింది. రంగురంగుల బతుకమ్మలతో ఇంద్రధనస్సు నేలకు దిగిందా అనేలా కొనసాగింది ఆ బతుకమ్మల శోభాయాత్ర. బతుకమ్మలన్నీ ఒక దగ్గర పెట్టుకుని ఆటపాటలు ముగిసిన తర్వాత ఆ బతుకమ్మలను ప్రధానంగా బతుకమ్మల పై పెట్టి పూజించే గౌరమ్మలను చివరిసారిగా మా బతుకులను చల్లంగా చూడమ్మా గౌరమ్మా, మా పిల్లాపాపలను ఆశీర్వదించమ్మా అని పూజించి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెరువులలో



కుంటలలో ప్రధాన వాగులలో నిమజ్జనం చేసినారు.నిమజ్జనం పూర్తైన తరువాత అమ్మ వారికి పెట్టిన ఇష్టమైన నైవేద్యాలను ఒకరికొకరు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు.అధికారుల పర్యవేక్షణ తో,పోలీసుల నిఘా నేత్రాలతో ఎటువంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ప్రశాంతంగా ముగిసినది.

### కొరవడిన పండుగ నిధులు

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలకు బతుకమ్మ ఘాట్ల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయటానికి నిధులు కొరవడినాయి. అధికారులు శానిటైజింగ్ మంచినీళ్ల లైటింగ్ కొంతమేరకు మాత్రమే ఏర్పాటు చేశారు. సద్దుల బతుకమ్మ అంటే చివరి రోజు హోరెత్తుతుంది మహిళా భక్తులు ప్రతి ఒక్కరు డిజె సౌండ్లను కోరుకుంటారు కానీ ప్రభుత్వం నుంచి అవేమీ ఏర్పాటు చేయటానికి నిధులు లేకపోవడంతో స్థానికంగా ఉన్నటువంటి గ్రామ పెద్దలు చందాలు వేసుకుని ఈ కార్యక్రమాలను నిర్వహించడం విశేషం.

# గోదావరి ఉగ్రరూపం



**-నేడు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవాహం**

**-సాయంత్రం నుంచి తగ్గుముఖం**

**-విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద గోదావరి నదీ ఉగ్రరూపం దాల్చుతుంది. నేడు మధ్యాహ్నం వరకు దాదాపు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహించనుంది. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో 43.80 అడుగుల ఎత్తులో ప్రవహించగా సోమవారం ఉదయం 6 గంటలకు 44.20 అడుగులకు చేరుకోగా, 7 గంటలకు 44.30 అడుగులు, 8 గంటలకు 44.40 అడుగులు, 9 గంటలకు 44.50 అడుగులు, 10 గంటలకు 44.60 అడుగులు, 11 గంటలకు 44.70 అడుగులు, 12 గంటలకు 44.80 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 44.90 అడుగులు, 2 గంటలకు 44.90 అడుగులు, 3 గంటలకు 45 అడుగులు, సాయంత్రం 4 గంటలకు 45.10 అడుగులు, 5 గంటలకు 45.30 అడుగులు, 6 గంటలకు 45.50 అడుగులు, 7 గంటలకు 45.90 అడుగులు, 8 గంటలకు 46 అడుగుల ఎత్తులో 10,52,534 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి పయనమవ్వుతుంది.

గోదావరి నది ఎగువన గల ఉప్పెర్ వర్ధ్యాం, దాపెవాడా బ్యారేజ్, భాగ్ ప్రాజెక్టు వద్ద గల సిర్పూర్ డ్యాం, పుజారిటొల డ్యాం, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, ఛిందార పెంచ్ డైవర్షన్ ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, అన్నారంలోని సరస్వతి బ్యారేజ్, మేడిగడ్డలోని లక్ష్మీబ్యారేజ్ వద్ద నుంచి భారీగా వరద నీరు దిగువ ప్రాంతానికి విడుదల అవుతుంది. ఈ క్రమంలో భద్రాచలం వద్ద మంగళవారం మధ్యాహ్నం వరకు గోదావరి నీటి 50 నుంచి 51 అడుగుల వరకు పెరగవచ్చునని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. అనంతరం సాయంత్రం నుంచి గోదావరి పెరగడం ఆగి స్వల్పంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లు సంప్రదించాలని పేర్కొన్నారు. అప్రమత్తమైన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాల జాబితాను సిద్ధం చేయగా ఆ గ్రామాలను తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిస్లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్లకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్ డ్రిల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మైక్ల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లోనే భద్రాచలం వచ్చే భక్తులు స్నానాలు చేసే విధంగా, బతుకమ్మలను నిమజ్జనం చేసే విధంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే గోదావరి పరివాహకమైన పలు చోట్లకు ఎవ్వరూ వెళ్లకుండా పట్టణ సీఐ నాగరాజు పటిష్ట నిషేధ ఆజ్ఞలు విధించారు. సెల్ఫీలు, వీడియోలు, రీల్స్ అంటూ యువత అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బతుకమ్మ సంబరంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రభాతవార్త తల్లాడ

సోమవారం బతుకమ్మ సంబరాలలో పాల్గొనటానికి విచ్చేసిన శాసన సభ్యురాలు మట్ట రాఘమై దయానంద్ నూతనకల్ బిల్లుపాడు గ్రామంలో ఘనగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనకల్ బిల్లుపాడు గ్రామాలలో స్థానిక మహిళలతో కలసి ఆమె కోలాటం ఆడారు ఆలయంలో



నాయకులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెటింగ్ వైస్ చైర్మన్



కాపా సుధాకర్ గణేష్ రవి జక్కంపూడి కిషోర్ సామినేని రామ అప్పారావు దీవెల కృష్ణయ్య నంబూరి కనకదుర్గ అడపా అనిల్ పాల్గొన్నారు.

## అమ్మవారు మండపాల్లో ప్రత్యేక పూజ



తల్లాడ మండలంలో నూతనకల్, బిల్లుపాడు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రగమాయి పాల్గొన్నారు. అమ్మవారు మండపాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని పలువురు మహిళలు రంగురంగులతో ప్రత్యే కంగా రూపొందించిన సద్దుల బతు కమ్మ వేడుకలను ఆనందాల మధ్య సంప్రదాయబ ద్ధంగా నిర్వహించారు.

## అంబేద్కర్ నగర్‌లో బతుకమ్మ వేడుకలు



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

తల్లాడ మండలం అంబేద్కర్ నగర్‌లో సోమవారం పోషమాసోత్సవాల సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి హాజరై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వేడుకలు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం రాత్రి దేవాలయం నందు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి కాముని శ్రీకాంత్,



శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకమండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, సభ్యులు మోర మల్లయ్య, కైలాసపు కోటేశ్వరి, కొండబాల రాం బాబు, అనంతు సత్యనా రాయణ, చెరుకు సీతారా ములు, పగిడి కత్తుల సత్యం, అర్చకులు తూపురాణి మధుసూదనా చార్యులు, అధ్యాపకులు నల్లానిచక్రవర్తుల బదిరీ నారాయణాచార్యులు, యాజ్ఞీకులు మరింగంటి రామచంద్రాచార్యులు, సహాయ అర్చకులు మరిగంటి శ్రీనివాసాచార్యులు, అమరవాది గోపాలచార్యులు, కోవెల ఉదయ కుమారాచార్యులు, చిలకమర్రి హేమంతాచార్యులు, నల్లనిచక్రవర్తుల సుధీరాచార్యులు, దేవాలయ సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సుధాకర్‌ను సన్మానించిన మట్టా దయానంద్



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా నియమితులైన కాపా సుధాకర్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సన్మానించారు. వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా తనను ఎంపిక చేసినందుకు సుధాకర్ దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపేందుక వెళ్ళగా దయానంద్ సుధాకర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాటుపడే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, భుక్యా అంజయ్య, కాపా మహేష్, గుండ్ల వెంకటేశ్వర్లు, భుకాన అంజయ్య, పుప్పాల నరసింహారావు, మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ పాల్గొన్నారు.

## సంధ్యారాణిను ఆదర్శంగా తీసుకోండి



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన దళిత బిడ్డ గొడ్ల సంధ్యారాణిను మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపిటిసి తుమ్మలపల్లి సత్యవతి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు సంధ్యారాణిను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి, ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మల్లిఖార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, దిరిశాల సీతారత్నం, గోగుల రాఘవ, నున్నా సాందీపులు, ఎల్లంకి వెంకటయ్య, తుమ్మ వలరాజు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల శాంతియుత ధర్నా



తల్లాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

రేషన్ డీలర్లకు గత ఆరు నెలల నుండి కమీషన్ ఇవ్వకపోవడంతో డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రావాల్సిన కమీషన్లు మాత్రమే కావాలని డిమాండ్ చేసున్నట్లు అధ్యక్షుడు మాళోత్ మాన్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, సుంకర నాగేశ్వరరావు, బిందు తదితరులు పాల్గొన్నారు.



# రంగాపురం లో వివాదాస్పదంగా చర్చి

గరిడేపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో ఒక చర్చి వివాదాస్పదంగా మారింది. గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన ఒక చర్చి తన పేరు మీదకు మార్చాలంటూ సూర్యాపేటకు చెందిన ఒక వ్యక్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు గ్రామంలో నిర్మించిన చర్చి గ్రామానికి చెందినదని గ్రామస్తులు అనేకమంది ప్రతి వారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామాల్లో ఉన్న చర్చి ఇప్పుడు మాది అంటూ ఒక వ్యక్తి వచ్చి దరఖాస్తు చేసుకోవటానికి గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా చర్చి ఎవరి పేరు మీదికి ఎక్కించరాదని గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారికి, మండల అభివృద్ధి



అధికారికి వినతిపత్రం అందజేశారు. సూర్యాపేటకు చెందిన సదరు వ్యక్తి తన పరపతిని ఉపయోగించి తప్పుడు ధృవపత్రాలను సృష్టించి చర్చిని కొనుగోలు చేసినట్లుగా అధికారులను బెదిరిస్తూ, స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో గ్రామానికి చెందిన లక్ష్మమ్మనే మహిళ సెవెంత్ డే అనే సంస్థకు చర్చి నిర్మించడం కోసం అమ్మినట్లు గ్రామస్తులు తెలిపారు. సెవెంత్ డే సమస్త తనకు అందని తప్పుడు ధృవపత్రాలు చూపిస్తూ రికార్డులలో తన పేరు నమోదు చేయాలంటూ అధికారులని బెదిరించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. సెవెంత్ డే సంస్థ నిర్వాహకులు ఎవరికి అమ్మలేదని, త్వరలోనే గ్రామానికి వచ్చి చర్చి విషయంలో పూర్తి వివరాలు అందిస్తామని వారు తెలిపినట్లు గ్రామస్తులు వివరించారు. ఈ విషయంపై ఎంపీడీవో సరోజ కు సోమవారం రంగాపురం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్, మీసాల వెంకన్న, ఏసురత్నం, అరవిందు, బుచ్చయ్య, బిక్షం, సైదులు, ముత్తయ్య, రవి, రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉండి రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వరా....?

**-భద్రాచలం - వాజేడు ప్రధాన రహదారి నిర్మాణానికై సిపిఎం పాదయాత్ర**

**-సంపూర్ణ మద్దతు తెలిపిన బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు**

**-బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

**-నిధులు సాధించేంత వరకు పోరాటం సాగిస్తాం**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ దేశంలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రమైన భద్రాచలం నియోజకవర్గానికి కేంద్రమైన భద్రాచలం నుండి వాజేడు వరకు 120 కిలోమీటర్ల ప్రధాన రహదారి ఇసుక లారీల వల్ల పూర్తిగా ధ్వంసం అయిందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం వారి బాధ్యత రాహిత్యానికి నిదర్శనంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం వాజేడు రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఇసుక లారీలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండలం ములకపాడు క్రాస్ రోడ్డు నుండి భద్రాచలం వరకు ప్రజా పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రకు నాయకత్వం వహించిన జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు.పాదయాత్రను సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ ప్రజాప్రతినిధులకు చలనం లేకుండా పోయిందని విమర్శించారు. నియోజకవర్గం మీద మాటల్లో ప్రేమ వలసబోస్తూ నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపుతున్నారని, స్వప్రయోజనాల కోసం పార్టీ మారుతూ అభివృద్ధి కోసం నియోజకవర్గ రోడ్లు కోసం పార్టీ మారినట్టుగా స్థానిక ఎమ్మెల్యే బిల్డప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వం నిధులు కేటాయించాలంటే ఇంకా ఎంత మంది ప్రాణాలు బలి తీసుకుంటారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సిపిఎం నిర్వహించిన ఈ పాదయాత్రకు ప్రధాన రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభించింది. మద్దతు తెలియజేయటానికి వచ్చిన వివిధ గ్రామాల రైతులు సామాన్య ప్రజానీకం 40 ఏళ్ల భద్రాచలం రాజకీయ చరిత్రలో ఒక రోడ్డు కోసం పాదయాత్ర నిర్వహించడం అనేటువంటిది ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనంగా ప్రజల అభివర్ణించారు. పాదయాత్రకు సిపిఐ దుమ్ముగూడెం మండల కమిటీ,బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ నాయకత్వంలో కమిటీ నాయకత్వంలోసంపూర్ణ మద్దతును ప్రకటించింది. బిఆర్ఎస్ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకత్వం పాదయాత్ర వద్దకు వచ్చి సంఘీభావాన్ని తెలియజేశారు. అలాగే సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు వారి నాయకత్వంతో హాజరై మద్దతు ప్రకటించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు సాధించేంతవరకు సిపిఎం తన పోరాటాన్ని యధావిధిగా కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. సీతారాంపురం గ్రామంలో స్థానిక రైతులు నాయకత్వంలో పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. లక్ష్మీనగరం, బుర్ర వేముల, రేగుబల్లి, నర్సాపురం, తూరుబాక గ్రామ ప్రజలు పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. వీరందరికీ పాదయాత్ర బృందం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.ఈ పాదయాత్రకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, కే.బ్రహ్మచారి, ఎంబి నర్సారెడ్డి, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ, మర్మం చంద్రయ్య, కొరసా చిలకమ్మ, చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు, తదితరులు నాయకత్వం వహించారు. యాత్రలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, దుమ్ముగూడెం మండల నాయకులు యలమంచి శ్రీను, బొల్లి సూర్యచంద్రరావు, సరియం కోటేశ్వరరావు, చర్ల మండల నాయకులు పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, శ్యామల, చంద్రం, దుమ్ముగూడెం మండల నాయకులు కొమరం చంటి,పూజారి సత్యనారాయణ, తెల్లం ధర్మయ్య, సమ్మక్క, తదితరులతోపాటు సాధారణ ప్రజలు సిపిఎం కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.




# రామయ్య సేవలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ర్రాష్ట కార్యదర్శి రాంనారాయణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి రామ్‌నారాయణ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు యూనియన్ మాజీ జిల్లా అధ్యక్షుడు బీ.వీ.రమణారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ్‌నారాయణ కుటుంబసభ్యులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో భద్రమహర్షి స్వామి వారిని, శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు జాగు వెంకటరత్నం, వెంకట్, రంజిత్, శ్రీశ్రీ, లక్ష్మీనరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర ఫారెస్ట్ చెక్ పోస్టు సమీపంలో ఆదివారం కారులో గంజాయి తగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 100 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నారని తెలుస్తోంది.



# ఏకగ్రీవ ఎన్నికల హర్షనీయం

**-విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల స్థానిక భవనం కూనవరం రోడ్డు భద్రాచలంలో సంఘ అధ్యక్షులు గ ం డి వా డ భూషణరావు అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు ఈ.జి.ఆర్.వెస్లీ, జనరల్ సెక్రెటరీ ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ... భద్రాచలం యూనిట్ జిల్లాలోనే ఒక ప్రత్యేకత ఉన్నదని , ప్రతి నెల వారి ఆర్థిక జనరల్ ఫండ్స్ నుండి సగం షేర్ జిల్లాకు జమ చేస్తున్నారని,ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకొనుట మంచి సాంప్రదాయమని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే బకాయిలలో డిఆర్క్యాష్ లెస్ ఈ హెచ్ ఎస్కార్డు ఇస్తారని, చాలా కాలం నుండి పేరుకు పోయినబకాయలు బిల్స్ కొంత ఇస్తారని తెలిపారు. జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదిక జి.వెంకన్న ఆర్థిక నివేదిక ఎస్.హనుమంతు రావు ప్రవేశపెట్టారు. వీటికి పెన్షనర్లు సూచనలు సలహాలు ఇచ్చి ఏకగ్రీవంగా ఆమోదించారు. పెన్షనర్లు గత కాలంలో ఏ విధంగా చేశారో రాబోయే కాలంలో ఏ సమస్యలు లేకుండా మంచిగా పని చేయాలని సుబ్బరాజు, టి.సిద్ధులు, ఐ.రూప శ్రీ, కే.శేఖర్ సూచించారు. మధ్యాహ్నం ఎన్నికల కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వచ్చిన ఎన్నికల అధికారి సుధాకర్ అబ్జర్వర్ సి.హెచ్.తిరుపాల్ ఎన్నికలు జరుగు విధానం గురించి తెలిపారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడుగా ఎన్.ఎస్అజరయ్య, అధ్యక్షుడుగా జి.భూషణరావు, కార్యదర్శి కె.మధుసూదన్రావు, ఆర్థికకార్యదర్శి ఎస్.హనుమంతు రావు, సహాయ కార్యదర్శి జి.వెంకన్న, ఉపాధ్యక్షుడు వై.రామచంద్రరావు, ఉపాధ్యక్షురాలుగా అనసూయ, సంయుక్త కార్యదర్శి జి.వి.సత్యనారాయణ, నిర్వహణ కార్యదర్శి కే.మాణిక్య కుమారి, ప్రచార కార్యదర్శి జి.తులసిదాసు(నామినేటెడ్ సభ్యులు) జిల్లా కౌన్సిలర్లు ఏ.శ్రీనివాసరావు,సిహెచ్ నరసింహులు,జి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సిహెచ్.పాపయ్య ,ఎం.కృష్ణమూర్తి, ఎం.సావిత్రి, ఎస్కే బడామియా ,జె.సత్యనారాయణ, బి.రామచంద్రరావులను ఎన్నుకున్నారు.

# గోదావరమ్మ వద్దకు తరలి వచ్చిన బతుకమ్మలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*





శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మహిళా భక్తులు ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో మహిళా మణులు శిరస్సును పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టుకుని పవిత్ర గోదావరిలో వదిలేందుకు బారులు తీరారు. దీంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో జాగ్రత్త చర్యలను చేపట్టారు. జాగ్రత్తల నడుమ మహిళా మణులు బతుకమ్మలను గోదావరిలో వదిలారు. ఈ ఏర్పాట్లను తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సీఐ నాగరాజు, ఎస్సైలు రామకృష్ణ, సతీష్‌లు పర్యవేక్షించారు.

# భద్రాద్రి దేవస్థాన ఉద్యోగికి ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నటువంటి శ్యామ్ అనే వ్యక్తి పాల్వంచ వెళ్తున్న సమయంలో యాక్సిడెంట్ కాగా వసుధ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ శ్రీనివాసరాజు ద్వారా విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆ కుటుంబానికి ఆసరాగా రూ.10వేలను ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు.కాగా ఈ చెక్కును సోమవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు చేతులమీదుగా శ్యామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ .. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం: గ్రంథాలయ చైర్మన్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో గ్రూప్ 2 ఫలితాలలో ఉద్యోగం సాధించి రమేష్, ఉపేంద్ర, సంతోష్ , వెంగళరావులను సోమవారం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సన్మానించారు. ఉద్యోగస్తులను శాలువాతో సత్కరించారు. బీద పేద విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ఎటువంటి కోచింగ్ లేకుండా గ్రంథాలయాల ద్వారానే మంచి ఉద్యోగాలు సంపాదించిన వీరికి గ్రంథాలయ చైర్మన్ అభినందనలు తెలియజేశారు. నేడు పోటీ ప్రపంచంలో లక్షల లక్షలు పెట్టి కోచింగ్ లోకి వెళ్ళిన వారికి కూడా ఇంతటి అవకాశం రాదు కేవలం గ్రంథాలయాల మీద ఆధారపడి చదివి ఉన్నత పదవులను పొంది ఉన్నారని



వారిని ప్రశంసించారు. ఇదే విధంగా వీరిని ఆదర్శంగా తీసుకొని అందరూ విద్యార్థులు చదివి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్ష దారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, యూత్ కాంగ్రెస్ లక్ష్మీదేవి పల్లి మండల ప్రెసిడెంట్ జల్లారపు ఈశ్వర్, పరీక్షలు సిద్ధపడుతున్న పోటీదారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదు

- సేవల ఫలితంగానే సిపిఐని ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలు
- కూనంనేని సమక్షంలో 220కుటుంబాలు సిపిఐలో చేరిక
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

ప్రజల కష్టాలు గుర్తించి వారి సమస్యల పరిష్కారంకోసం కృషి చేసేదే ఎర్ర కండువా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సుజాతనగర్ మండల సర్వారం, చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా, పాల్వంచ మండలం దండెబోర్ గ్రామాలకు చెందిన 220 కుటుంబాలు ఆదివారం రాత్రి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో ఆదివారం రాత్రి సిపిఐ జిల్లా కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు, పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని ఐదించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన ఇరవై నెలల కాలంలో ఎమ్మెల్యేగా



నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంకోసం అనునిత్యం శ్రమిస్తున్నాని, వరకాల అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని, ప్రజలకు అందిస్తున్న సేవలింగా ప్రజ సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న వారు ప్రజాసేవలను విస్తరించడం ద్వారా పార్టీని మరింత అభివృద్ధి చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నాయకులు రాంచందర్, బానోతు గోవిందు, మన్నెం వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో అన్ని ఆటంకాలు తొలగాలి

- ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

దుర్గామాత అనుగ్రహంతో అన్ని ఆటంకాలు తొలగాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. స్థానిక రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసారు. దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరి ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు,




రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పరమేష్ యాదవ్, జానీభాయ్, పూనెం శ్రీనివాస్, పెద్దమ్మ తల్లి పాలక మండలి సభ్యులు, యర్రంశెట్టి ముత్తయ్య, ఐవైసీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, ప్రణయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణలోపం వల్లే బస్టాండులో అసౌకర్యాలు

- ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి, సిబ్బందిని వేధించడం మాని సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టండి
- నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము
- కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణలోపంవల్లే ఆర్టీసీ బస్టాండు అసౌకర్యాలకు నిలయంగా మారిందని, అధికారులు తీరు మార్చుకొని సౌకర్యాల మెరుగుపై దృష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు



కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అసౌకర్యాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండుకు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వాచిపోతుంటారని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం, ఆవరణ పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోందని దీన్ని సరిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సిబ్బందిని వేదించడంపైనే దృష్టి సారిస్తున్న విషయం తనదృష్టికి వచ్చిందని, దీన్ని సరిచేసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలకు సిఫారసు చేతనాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులకోసం ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలో నిధులు మంజూరవుతాయని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, ఆర్టీసీ అధికారులు వున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రైతుల శ్రేయస్సే సొసైటీ ధ్యేయం

- అందరికీ యూరియా అందించేందుకు ప్రయత్నం
- సకాలంలో రుణాలను తిరిగి చెల్లిస్తే రైతులకు మేలు
- సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



జూలూరుపాడు వ్యవసాయ సహకార ప్రకృతి సంఘం సొసైటీలో దాదాపు 6000 మంది వరకు రైతులు సభ్యత్వం పొంది ఉన్నారు. 3780 మందికి పైగా వ్యవసాయ రుణాలను సొసైటీ ద్వారా తీసుకున్నారు. ప్రభుత్వం ద్వారా కొంతమంది రైతులకు రుణమాఫీ కూడా జరిగింది. 2100 మంది రైతులకు గాను ఇప్పుడు 20 కోట్ల మేర రుణాలు బకాయి ఉన్నాయి. ఈ సందర్భంగా నూతనంగా సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొమ్మినేని పాండురంగారావు సోమవారం ప్రభాతవార్త విలేకరితో మాట్లాడారు. సొసైటీలో సభ్యులు వ్యవసాయ సీజన్లో పంటల సాగు కోసం రుణాలు తీసుకుంటూ ఉంటారని, పంటల చేతికి వచ్చిన తర్వాత తిరిగి రుణాలను చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియ ప్రతి ఏటా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందని తెలిపారు. అయితే రైతు శ్రేయస్సే ధ్యేయంగా సొసైటీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సొసైటీలో 20 కోట్ల మేర బకాయి ఉందని, రైతులు సకాలంలో చెల్లిస్తే ఏడు శాతం మాత్రమే వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. నిబంధనల ప్రకారం కాలపరిమితి మించిపోతే తీసుకున్న రుణాలుకు 13 శాతం మేర వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని, ఇది రైతులకు భారంగా మారుతుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రుణాలు తీసుకున్న సొసైటీ సభ్యులు అందరికీ సకాలంలో రుణాలను చెల్లించాలని తెలియజేస్తున్నామని, అంతేగాక మొబైల్ ద్వారా ప్రత్యేకంగా మెసేజ్ ద్వారా కూడా వారిని చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 30 లక్షల మేర తిరిగి చెల్లింపులు జరిగాయని, రైతులు కూడా రుణాలను సకాలంలో చెల్లించి అదనపు వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు. యూరియా సరఫరాలో కొంత కొరత ఏర్పడినా రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోజుకు 20 నుంచి 30 టన్నుల మేర యూరియా దిగుమతి జరుగుతుందని, రైతుల అవసరాల మేర సరిపెట్టడం చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాక నియమ నిబంధనలతో సొసైటీ సభ్యులు భూమి తాకట్టు ద్వారా దీర్ఘకాలిక రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ స్కీం కింద రూ 1 లక్ష నుంచి 5 లక్షల వరకు గేదెలు గొర్రెలు, మేకలు ఆవులు వంటివి కొనుగోలు చేసుకుని ఆర్థిక అభివృద్ధి పొందవచ్చని అన్నారు. ఎటువంటి సబ్సిడీ లేని ఈ రుణాలు ఐదు సంవత్సరాల కాలపరిమితితో, 87 పైసలు వడ్డీతో వాయిదాల పద్ధతిన కచ్చితంగా తిరిగి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

కొత్తగూడెం జిల్లా రామవరం 14 డివిజన్లో సుమారు ..10 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్డుకు ఈరోజు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై పిఓ ఏపిఓలకు శిక్షణ

**- ఎన్నికల సంఘం నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి**

**- ఎంపీడీవో బయ్యారపు అశోక్**

చంద్రుగొండ ప్రభాతవార్త:

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పిఓ ఏపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అయ్యన్నపాలెం లక్ష్యా గార్డెన్ లో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో ఎన్నికల విధుల్లో ఉండే పిఓ, ఏపిఓ లకు మాస్టర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ .... నేటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికలు ముగిసేంతవరకు ఎక్కడ ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అందరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన



సీనియర్లు ఉన్నారని. అలాగే ఇప్పుడు కొత్తగా ఉన్నవారు కూడా ఉన్నారని. వారు మాస్టర్లు ఇచ్చే ట్రైనింగ్ ను అర్థం చేసుకొని ఎన్నికల విధుల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపీవోలు, ట్రైనర్స్, తదితరులు, పాల్గొన్నారు.




## జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

**- మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి**

ములకలపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. ములకలపల్లి మండల పరిధిలో మొగరాలగుప్ప గ్రామంలో సోమవారం జరిగిన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, దీనివలన నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచం లోని మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినపుడు, బానిసలు ఎటువంటి పరిస్థితులలో కూడ స్వాతంత్రులుగా గాని యజమానులుగా కానీ కావడానికివీలు లేదనే శాశ్వత నిషేదాలు లేవుఅని అన్నారు. కాబట్టి వర్గాల మధ్య కానీ కులాల మధ్య కానీ ఉన్న తేడాలు బద్దలు కాలేదు అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రతిపాదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో విజయవంతంగా మనమందరం శక్తిమేరకు కొనసాగించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, అమర్లపూడి రాము జిల్లా నాయకులు పోతుగండి లక్ష్మణ్, సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మండల నాయకులు కోర్స గణపతి, నాకిరిగంటి నాగేశ్వరావు, నర్రబోయిన వెంకటేశ్వర్లు, యర్రగొర్ల రామారావు, ఒరుగంటి శ్రీను, బండారు నాగేంద్రబాబు, వెల్కమ్ చలమన్న, కల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

పాల్వంచ రురల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతెలబోర, నాగారం, బసవతారకకాలని ఎంపీటీసీల పరిధిలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ.... రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ మరియు సర్పంచ్ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని. గ్రామాలలో అభివృద్ధి పనులు నిర్వహించడంలో ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి ప్రజలకు మంచి పరిపాలన అందించడంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు ఎనలేని కృషి చేస్తున్నారని. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు , ఎంపీటీసీలు ,జెడ్పిటిసి ని గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకొనుటకు సిపిఐ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ జిల్లా నాయకులు. ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, కార్యకర్తలు ఎల్లంకి శివరావు, పోలేబోయిన వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు(చంటి),పొంది రోశయ్య,నెల్లెల నాగరాజు, కంటే గోవర్దన్, చంచలపురి శ్రీనివాసరావు, బానోత్ రంజిత్, సాయిలు వెంకన్న, మేక రాంబాబు, బాదావత్ శ్రీను, రెంటాల సుందర్రావు, బత్తుల గోపాలకృష్ణ, జర్పుల మోహన్, విజయ్ రావు, సాయిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కాపు సీతాలక్ష్మి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కాపు కృష్ణ ఫైర్ వర్క్స్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



రామవరం సింగరేణి బిల్డింగ్ ఆఫీస్ ఎదురుగా గల గ్రౌండులో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మరియు కాపుకృష్ణ ఫైర్వర్క్స్ వారి( దీపావళి టపాకాయల దుకాణం ) ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున కొత్తగూడెం ఆడపడుచులందరూ కూడా బతుకమ్మలు తీసుకొని వచ్చి బహుమతులు గెల్చుకున్నారు. మొదటగా బతుకమ్మలు తీసుకువచ్చిన ముగ్గురు మహిళలకు ఒకటి రెండు మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది, అలాగే మంచిగా బతుకమ్మలు పేర్చిన మహిళలకు ఒకటి రెండు



మూడు పట్టుచీర బహుమతులు ఇవ్వడం జరిగింది మంచిగా బతుకమ్మ పాటలు పాడిన మహిళలకు ఒకటి రెండు మూడు బహుమతు ఇంకొక 10 కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. డాన్సులు వేస్తూ పాటలు పాడిన వారికి సీనియర్స్ కు మొదటి రెండు మూడు బహుమతులు, జూనియర్స్ కు మొదటి రెండు మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది. బతుకమ్మలు తీసు కొన్నివచ్చిన వారికి 100 మందికి బహుమతులు ఇవ్వడం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి( తెలంగాణ కార్మిక సంఘం) చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది. వచ్చి మొదటి బహుమతి అందుకున్న ఆపాల లక్ష్మి, రెండవ బహుమతి అందుకున్న పిడుగు సత్యవతి, మూడవ బహుమతి అందుకున్న వెంపటి రమాదేవి గారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో బిఆర్ఎస్ నాయకులు తోగారా రాజశేఖర్ గారు, రామిళ్ల మధు, జినీత్, నవనీత్, పెంట్రాజు, సబ్బని శ్రీనివాస్, వెంపటి రవికుమార్, షణ్ముఖ, ప్రకాష్, పవన్, వినీత్, రోషన్, సోహల్, ఉపేంద్ర, సుమ, ఈశ్వరి, కళ్యాణి, శిరీష, పట్టణ ఆడపడుచులు పాల్గొన్నారు.

## సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడదాం

**- సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ జిల్లానేత జాటోతు కృష్ణ**

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :

మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కులనిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బానోతు ధర్మ అధ్యక్షతన సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాటోతు కృష్ణ హాజరై మాట్లాడారు. జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ




సంస్కర్త అని కొనియాడారు. సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి బాలికల కోసం భారతదేశంలో మొట్టమొదట పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, ఇరప రాజు, ఈరు, నాగేశ్వరరావు, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి..

**- బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** బతుకమ్మ ఘాట్ల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ముర్రేడు వంతెన వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. డి.ఎస్.పి రహమాన్, లు శీతి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కరుణాకర్, శ్రీ రమణ రెడ్డి, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ఉన్నారు.



# దేశంలో మనువాదాన్ని తిప్పి కొట్టాలి...

- రిజర్వేషన్లను పరిరక్షించాలి
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అమలు చేయాలి
- సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి దోహదపడాలి
- సమ సమాజ స్థాపనే కెవిపిఎస్ లక్ష్యం
- కుల వివక్షతను అంతమొందించేందుకు పనిచేయాలి
- పల్లెల్లో విస్తృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి
- కెవిపిఎస్ మండల మహాసభలో నందిపాటి మనోహర్



**బోనకల్, ప్రభాతవార్త :**

దేశంలో పేట్రేకపోతున్న మనువాదాన్ని కెవిపిఎస్ ఉద్యమాలతో తిప్పికొట్టి, సమ సమాజ స్థాపనే లక్ష్యంగా కేవీపీఎస్ పనిచేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు మండల పరిధిలోని జానకిపురం తేజ ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ నాలుగో మండల మహాసభ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ పల్లెల్లో కుల వివక్షతను అంతమొందించేందుకు కెవిపిఎస్ కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు దేశవ్యాప్తంగా అమలవుతున్న రిజర్వేషన్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అంతే కాకుండా సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపి సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు ప్రతి ఒక్కరూ కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిత్యం కెవిపిఎస్ కార్యకర్తలు పని చేయాలన్నారు అంతేకాకుండా పల్లెల్లో గ్రామ సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి కెవిపిఎస్ నిర్మాణం బలోపేతం చేయాలన్నారు అదే విధంగా అక్టోబర్ 2నుంచి 8వ తేది వరకు 28 వ కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలన్నారు అదేవిధంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు తొలుత కెవిపిఎస్ ఆధ్వర్యంలో తేజ ఫంక్షన్ హాల్ నుంచి జానకిపురం ప్రధాన సెంటర్ వరకు కెవిపిఎస్ ర్యాలీగా బయలుదేరి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు అనంతరం నూతన కెవిపిఎస్ మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా రామాపురం గ్రామానికి చెందిన గాల్లపాటి రమేష్ , మండల కార్యదర్శిగా తూటికుంట్ల గ్రామానికి చెందిన నోముల పుల్లయ్యను వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ రైతు సంఘం నాయకులు కిలారి సురేష్ చింతలచెరువు కోటేశ్వరావు , బానోతు నరేష్, తాళ్లూరి బాబు, ఉప్పెర శీను, మంద సత్యానందం, కెవిపిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాయన్నపేటకు చెందిన డాక్టర్ మృతి



**బోనకల్, ప్రభతవార్త :**

మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన,మహారాష్ట్ర లోని షిరిడిలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలో పీజీ పిడియాట్రి ట్రిక్ చేస్తూ బలవన్ మరణానికి గురి అయిన డాక్టర్ మరీదు వినోద్ కుమార్ పార్థివ దేహాన్ని ఈరోజు మధ్యాహ్నం రాయిన పేట లోని బంధువుల నివాసానికి తీసుక రావటం జరిగినది. గ్రామ ప్రజలు భౌతికాయాని సందర్శించి కన్నీటి పర్వతాలయ్యారు వినోద్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ తదితరులు అత్యధిక సంఖ్యలో వచ్చిన ప్రజానీకం వినోద్ భోతికకాయన్ని దర్శించు కొని శోక తప్త లైనారు తల్లి తండ్రులు కిషోర్ కోటీశ్వరి చాలా కష్టపడి చదివించి తమకుమారుడివినోద్ ను డాక్టర్ చేసారని అందరూ అనుకోవటం జరిగినది గ్రామానికి మంచి పేరు పెడతారని ఆశించిన గ్రామస్తుల ఆశలు నడియాశలు అయ్యాయని గ్రామస్తులు వాపోతున్నారు ఈ నమః దేహాన్ని టిడిపి. సిపిఐ. సిపిఎం. సందర్శించి ఆయన మృతదేహాన్ని నివాళులర్పించారు

# జమ్మిబండ అమ్మవారి సన్నిధిలో చిత్ర ప్రదర్శన



**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

స్థానిక జమ్మిబండ శ్రీదేవి శరన్నవరాత్రులలో 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో అలంకరించుకొని, మహిళా భక్తులచే ప్రత్యేక కలశ పూలందుకొని సాయంత్రం చిన్నారులచే నూతనముగా అక్షరాభ్యాసం చేసుకొనే వారికీ, అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులచే శ్రీ సరస్వతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వారికీ నోటుపుస్తకం, పెన్ ను అందించడం జరిగింది. తీర్థ ప్రసాదం కార్యక్రమం తదుపరి జమ్మిబండకు విచ్చేయు భక్తుల ఆహ్లాదం కొరకు ఎల్ ఈ డి స్క్రీన్ పై మహావతార్ లక్ష్మీ నరసింహా చిత్ర ప్రదర్శించడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శన పట్ల పిల్లలు, మహిళా భక్తులు భక్తబృందం వారికీ ధన్యవాదములు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో తూములూరి లక్ష్మీ నరసింహా రావు, పసుమర్తి లోహిత్ లతో పాటు కార్యకర్తలు జెమ్మి సిద్దు, పామర్తి మహేష్, పాకలపాటి రాంబాబు తదితరులు పర్యవేక్షించారు.

# శ్రీ సరస్వతి దేవిగా దర్శనమించిన దుర్గాదేవి



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

24 ఏరియాలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా న ఐదవ రోజు శనివారం శ్రీ దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవి పెడతా దేవి అవతారంలో భక్తులకు దర్శన ఇవ్వగా భక్తులు అమ్మవారి దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం భారీ ఎత్తు కుంకుమ పూజ నిర్వహించారు. ఇది ఇలా ఉండగా సాయింత్ర అయ్యగారు ఉదయ్ భాస్కర్ భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు. సరస్వతి దేవి అవతారంలో దర్శనం ఇచ్చిన నేపథ్యంలో స్థానిక 23 వార్డ్ మాజీ కౌన్సిలర్ దంపతులు కుమ్మరి రవీందర్ వనిత లు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు పలకలు బలక్పాలు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# టేకులపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ

**టేకులపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మ అలంకరించి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపాలలో పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం డప్పు వాయిద్యాలతో గ్రామ ప్రధాన కూడలల్లో బతుకమ్మ ఆట పాటలతో మహిళలు సందడి చేయగా, యువత డిజే సౌండ్ తో



నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. టేకులపల్లి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అనంతరం మహిళలు తమ కోరికలు కోరుకొని వారి బతుకమ్మలను గంగమ్మ ఒడి కి చేర్చారు.




# ఆళ్లపాడులో జరిగే సిపిఐ నాయకుల విగ్రహావిష్కరణ, సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, ప్రభాతవార్త:**

మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి బుంగా నాగభూషణం, ఆళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ నాయకురాలు బుంగా వెంకటనర్సమ్మల విగ్రహావిష్కరణ, సభ ను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలం లోని ఆళ్లపాడు గ్రామంలో శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్ అధ్యక్షతన శాఖ సమావేశాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలోపేతానికి కృషి చేసిన వారిలో కామ్రేడ్ బుంగా నాగభూషణం ఒకరనీ, నిబద్ధత గల కమ్యూనిస్టుగా పనిచేశారనీ, కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అన్ని ఆందోళనలకు, ప్రజా ఉద్యమాలకు నాగభూషణం నేతృత్వం వహించారన్నారు. ఆళ్లపాడులో నిరుపేదలకు భూ పంపిణీలు కీలక భూమిక పోషించారని, అమరజీవి బుంగా వెంకటనర్సమ్మ గ్రామ సర్పంచ్ గా ఆళ్లపాడు గ్రామ అభివృద్ధికి మరియు సిపిఐ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ఆళ్లపాడు వాగుపై వంతెన నిర్మాణం, రహదారుల అభివృద్ధిలో కీలక భూమిక పోషించారనీ, ఆళ్లపాడు గ్రామ అభివృద్ధి మరియు సిపిఐ బలోపేతానికి కృషి చేసిన అమరులు బుంగ నాగభూషణం, బుంగ వెంకటనర్సమ్మ దంపతుల విగ్రహాలను అవిష్కరించి, నిరంతరం మననం చేసుకోవడంతో పాటు స్ఫూర్తిని పొందాలని సిపిఐ ఆళ్లపాడు గ్రామశాఖ, మండల సమితి భావిస్తుందని పేర్కొన్నారు. బుంగ నాగభూషణం గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు ఆళ్లపాడు గ్రామం లో విగ్రహావిష్కరణ, సభ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ విగ్రహావిష్కరణ, సభకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారనీ, కావునా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బుంగ నరసింహ, మాలది ధనరాజ్, బెజవాడ పుల్లమ్మ, పుల్లయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీ చొరవతో రైతులకు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోగల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు 31 మంది రైతుల మోటార్ సర్వీస్ ఉండగా ఒకే ఒక ట్రాన్స్ఫారం 15 రోజుల క్రితం కాలిపోతే విద్యుత్ శాఖ వారిని గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు నూతన ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి ట్రాన్స్ఫారానికి గ్రామ కాంగ్రెస్ కమిటీ సహకారం ద్వారా మధిర నుండి తెప్పించి రైతుల యొక్క నీటి సమస్యను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ కాంగ్రెస్ కమిటీ వెన్నుదన్నుల నిలిచింది ఇట్టి ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటుకు ఏ ఈ మనోహర్, లైన్ ఇన్స్పెక్టర్ నర్సి రెడ్డి, టెక్నీషియన్ తిరుపతిరావు మొదటి వారికి గ్రామ కాంగ్రెస్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకట్రావు, యూత్ కాంగ్రెస్ మెంబర్ గుజ్జు సురేష్ మొదలగువారు పాల్గొని విద్యుత్ శాఖ వారికి సహకరించారు.

# దారి చూపుని వీధి దీపాలు... అంధకారంలో గ్రామాలు..

- వెలగని వీధి దీపాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- వీధిదీపాలైన పెట్టండయ్యా సారో

**ఆళ్లపల్లి 29 సెప్టెంబర్ ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మారుమూల మండలం ఆళ్లపల్లి మండలంలో అడవిని అనుకొని కొండకొనలలో చీకటి పడితే చిమ్మ చీకట లాగానే ఉండే గ్రామాలలు పూర్తిగా అంధకారంలో ఉన్నాయని ఆదివాసి గిరిజనలు పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోనే దసరా పండగ బతుకమ్మల పండగ అంటే ఆడబిడ్డల పండగని ఈ పండగ పెద్ద పండగ అని ఈ పండగకి పట్టణ ప్రాంతాలలో ఉన్న వాళ్ళు ఎక్కడ ఎక్కడ ఉన్నటువంటి వాళ్ళు కూడా తమ గ్రామాలకు చేరుకొని ఈ పండగ ఇంటి ఆడబిడ్డలు అల్లుళ్లు కూతుళ్లు ఎంతో సంతోషంగా జరుపుకునే ఈ పండగ వాతావరణం లో గ్రామాలు చిమ్మ చీకట్లో ఉండి పోవటంతో పూర్తిగా అంధకారంలోకి వెళ్లడంతో చీకటి పడితే బయటికి వెళ్లాలంటే ఆదివాసి గిరిజనలు తేలు పాములు ఎక్కడ ఉంటాయో తెలియని పరిస్థితి ఎప్పుడు ఏమవుతుందని భయంతో బయటకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న పట్టణ ప్రాంతాలకే వీధిలైట్లు వీధి దీపాలు తప్ప పల్లె ప్రాంతాలలో ఉండే మా ఆదివాసి గిరిజనులను అంత హీనంగా దీనంగా చూడటమేంటని మా ఈ ప్రాణాలు కావా మీవే ప్రాణాల ఒకసారి మా ప్రాంతాలలో గ్రామాలలో ఒక రోజు



రెండు రోజులు ఉండి చూడండి మా బతుకులేంటి మా పరిస్థితి ఏంటి అని కనీసం వీధి దీపాలకైనా నోచుకోవడం లేదని కాలం ముందుకు పోతుందా వెనక్కి వస్తుందా ఇంకా అంధకారంలో గ్రామాలు ఉండటమేటనని ప్రభుత్వంపై అధికారులపై ఆదివాసి గిరిజనలు మండిపడ్డారు పండగ వేల దగ్గరకు వస్తున్న సమయంలో ఈ చిమ్మ చీకట్లో ఇంటి ఆడబిడ్డలు బంధువులు చుట్టాలు ప్రతి ఒక్కరూ చీకట పడితే బయటకు వెళ్ళవలసిన పరిస్థితి ఆడబిడ్డలు బతుకమ్మల ఆట ఆటలాడుకునే సమయంలో వీధి దీపాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని గిరిజన ప్రాంతాల్లో గ్రామాలను పండగ వాతావరణం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా తక్షణమే గ్రామాలలో వీధి దీపాలతో వెలుగులు ఉండేటట్టు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను అధికారులను వేడుకుంటున్నామని ఆదివాసుల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...

- ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
- జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు 2 విడుతలలో...
- గ్రామపంచాయతీ ఎన్నికలను 3 విడతల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని మాట్లాడుతూ ... తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించిందని ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ), గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ

- ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**





స్థానిక హేమచంద్రాపురం లోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సీఐలు, ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్టాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సిఐలు కరుణాకర్, చిట్టిబాబు, పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ

- జిల్లా కలెక్టర్ అనుదీప్
- డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..
- ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 29:**



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తొమ్మిదవ రోజు సోమవారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయాల్లో అట్టహాసంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు. ఈ వేడుకల్లో డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# పండుగల్లోనూ పస్తులపాలు

- మూడు నెలల జీతం బాకీ.. రోడ్డెక్కిన కార్మికులు
- వేతనాలు ఇవ్వకపోతే ఆత్మహత్యలే మార్గమా?
- గ్రామాల శుభ్రత చూసే వారే అప్పుల బారిన
- రెండు రోజుల్లో జీతాలు చెల్లిస్తాం - అధికారులు హామీ

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్29:




ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. మూడు నుంచి నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పండుగ సమయంలోనూ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయంటూ కార్మికులు ఆందోళనకు దిగారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ, వేతనాలు నిలిపివేయడం వలన కార్మికులు అప్పులపాలు అవుతున్నారని, వర్షాకాలంలో రక్షణ పరికరాలు లేక మురుగులో పని చేసి అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల వలన కొంతమంది కార్మికులు ఆత్మహత్యల దారిలోకి వెళ్తున్నారని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ, దసరా పండుగ సమయంలో కూడా కార్మికులు పస్తులపాలు కావడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వం కార్మికులను శాశ్వతం చేసి, కనీసం రూ.26,000 వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించకపోతే ప్రభుత్వం తీవ్రంగా ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ధర్నా అనంతరం యూనియన్ ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు డీపీవోలను కలిసి వేతన సమస్యను వివరించారు. రెండు రోజులలో పెండింగ్ జీతాలు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు, నాయకులు మిగడ సైదులు, కత్తుల బిక్షం, చిట్టెం సైదులు, జోగా నాగేశ్వరరావు, కనకరాజు, ప్రసాద్, భీమా, రమేష్, రాజు, రవి, శంకర్, హరిదాస్, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# సోలార్ ప్యానెల్స్‌తో ఉచిత విద్యుత్

- కలెక్టర్ పిలుపు
- రూఫ్ టాప్ సోలార్‌పై అవగాహన
- పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన సమీక్ష
- ఇంటి యజమానులకు భారీ ప్రయోజనం
- 3 కిలోవాట్ల వరకు 78 వేల రూపాయల సబ్సిడీ

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 29:





జిల్లా ప్రజలు రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై ముందుకు రావాలని, దీని ద్వారా విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆయన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి పథకం వివరాలు తెలియజేశారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పర్వ్ పేరిట అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇంటి పైకప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగం సాధ్యమవుతుందని అన్నారు. ఒక కిలోవాట్‌కు రూ :30,000 రెండు కిలోవాట్లకు రూ :60,000 మూడు కిలోవాట్లకు రూ :78,000 వరకు సబ్సిడీ లభిస్తుందని, మిగతా నిధులు బ్యాంకు రుణాల ద్వారా పొందవచ్చని వివరించారు. అర్హులు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం హెల్ప్ లైన్ 1912 లేదా సంబంధిత ఏఈ/డీఈ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుండె వైద్య నిపుణునికి సన్మానం..

ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా కేంద్రం నెహ్రూ నగర్ స్తంభాద్రి ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. సోమవారం అంతర్జాతీయ గుండె దినోత్సవ సందర్భంగా సోమవారం స్తంభాద్రి హాస్పిటల్ లోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి మరియు రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలియజేసి, తమ సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహిస్తూ 266 మందికి గుండె సంబంధిత రోగాలు రాకుండా కాపాడినందుకు అభినందించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని డాక్టర్ హర్ష తేజను అభినందించినారు.

# బతుకమ్మే జీవనాధారం..

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 29:






ఖమ్మం పట్టణంలోని రోడ్డు పక్కన కూర్చుని బొంగులు, కర్రలు, బాంబూలుతో ఓ చక్రం నేసుకుంటూ, పెద్ద గోళాకార ఆకృతులు తయారు చేస్తూ కష్టపడుతున్న వారిని చూసి ఎవరైనా ఒక సారి ఆగి చూస్తారు. వీరి జీవితం మొత్తం బతుకమ్మ పండుగ చుట్టూనే తిరుగుతోంది. ప్రతి ఏడాది శ్రావణం ముగిసి, ఆశ్వయుజం మాసం మొదలవగానే వీరి పనులూ మొదలవుతాయి. బతుకమ్మ పండుగ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు, ఆ పండుగకు ఉపయోగించే"బతుకమ్మ గోపురం" నిర్మాణం కోసం వీరికి డిమాండ్ పెరుగుతుంది. బాంబూలు, వడ్లచెక్కలు, తాటి మట్టెలు కోసి సగం రాత్రంతా వీళ్లు ఇలాగే కూర్చుని పని చేస్తుంటారు. వీరు చేసే పని అంత సులభం కాదు. ఒక బతుకమ్మ గోపురం తయారు చేయాలంటే గంటల తరబడి కూర్చుని కర్రలను కోసి, వంచి, వలయాలుగా కట్టాలి. వర్షం పడినా, రాత్రి కావొచ్చు, వీధి మీద దుమ్ము ఎగరినా, వీరి పనికి మాత్రం అంతరాయం ఉండదు. వీరికి రోజువారీ కూలి లాంటిది లేదు – బతుకమ్మ సమయంలోనే వచ్చే ఆదాయం వీరి కుటుంబాన్ని గడిచే ఏడాది మొత్తం నెట్టేస్తుంది. ఒక బతుకమ్మ ఫ్రేమ్‌కు గరిష్టంగా ..300..500 మాత్రమే దొరుకుతుంది. రోజుకు 23 బతుకమ్మలే చేయగలరు. అంతా కష్టపడి చేసుకున్నా ఒక వారం పది రోజులు మాత్రమే పని ఉంటుంది. ఆ తర్వాత మళ్లీ పని లేని ఖాళీ రోజులు. పండుగ వచ్చి పోయాక వీరు మరోసారి చిన్న చిన్న కూలి పనులు చూసుకోవాల్సిందే. ఇంకా బాధ ఏమిటంటే, ఈ కళ వీళ్ళతోనే మాయమైపోతుంది. కొత్త తరం ఈ పని పట్టుకోవడానికి ఇష్టపడటం లేదు. కష్టానికి డబ్బు రావడం లేదు, గుర్తింపు రావడం లేదు."పండుగ ఉన్నప్పుడే మాకు వెలుగు... మిగతా కాలం అంతా చీకటే" అని వాసం నాగేశ్వరావు చెప్పే మాటల్లోని నిస్సహాయత వినిపిస్తుంది. ఇంత కష్టం పడుతూ సంప్రదాయాన్ని నిలబెట్టే ఈ బతుకమ్మ కార్మికుల కోసం మన సమాజం ఎంతగానో చేయాలి. పండుగ రోజున మనం పూలతో అలంకరించిన బతుకమ్మను మేడపై ఉంచి ఆనందిస్తే, ఆ బతుకమ్మకు ప్రాణం పోసిన వీరి కష్టాన్ని మాత్రం గుర్తుంచుకోవడం మరిచిపోతాం. బతుకమ్మ పండుగ వెలుగుల వెనుక వీళ్ల చీకట్లు దాగి ఉంటాయి. పండుగ వచ్చినప్పుడే పనివాళ్లుగా మారే వీరికి పండుగే జీవనాధారం.

# బిఆర్ఎస్ కార్యాలయంలో అట్టహాసనంగా బతుకమ్మ వేడుకలు

- వేడుకలకు హాజరైన మాజీ మంత్రి రాథోడ్ సత్యవతి..
- ఎంపీ గాయత్రి రవి పలువురు మాజీ ఎమ్మెల్యేలు

ఖమ్మం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



ఖమ్మం తెలంగాణ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ టాటా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి తో పాటు పలువురు పార్టీ ముఖ్య నేతలు వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన నాటి నుంచి సద్దుల బతుకమ్మ వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బతుకమ్మ ఆటపాటలతో పార్టీ నేతలు సందడి చేశారు. పెద్ద ఎత్తున మహిళలు ప్రత్యేకంగా బతుకమ్మలను తయారు చేసుకొని తీసుకువచ్చి ఉర్రుతలు ఊగించే బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ వేడుకలకు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్ జె సి కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బెల్లం వేణు, ఖమ్మం రూరల్ మాజీ ఎంపీపీ ఉమాదేవి, గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, కార్పొరేటర్లు శ్రీవిద్య, శీలంశెట్టి వీరభద్రం రమాదేవి, తోట రామారావు, జ్యోతి రెడ్డి, ఎస్.కె మక్బుల్, నాయకులు బత్తుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# బండారు సూరయ్యకు శెట్టి నివాళులు

ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :




ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు బండారు సూరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామం నందు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఫంక్షన్ హాల్ నందు కీర్తి శేషులు బండారు సూరయ్య దశ దిన కర్మకు హాజరయ్యి నివాళులు తెలియజేశారు. వారితో పాటు మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుపులేటి దేవేందర్, ఖమ్మం నగర కార్పొరేటర్ చామకూరి వెంకన్న, ఎర్రా అప్పారావు, జి శ్రీదేవి, జివివిఎల్ నరసింహారావు, మాటేటి రవి అనంతరం వారి నలుగురు కుమారులను వారి కుటుంబ సభ్యులను పరామర్శి మున్నూరు కాపు సంఘం వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# తల్లీ నిన్నేపుడు ఉయ్యాలో... ధ్యానించేదమ్మ ఉయ్యాలో...

- మణుగూరులో అత్యంత ఉత్సాహంతో సద్దులు
- ఆనందోత్సాహంతో బతుకమ్మ వద్ద ఆడిపాడిన మహిళలు





**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :** మణుగూరు మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో... శ్రీగౌరి నీ పూజ ఉయ్యాలో... చేయబోతినమ్మ ఉయ్యాలో... కాపాడు మమ్మేలు ఉయ్యాలో... శంకరా పార్వతి ఉయ్యాలో... శాంభవీ రాణివే ఉయ్యాలో... తల్లీ నిన్నేపుడు ఉయ్యాలో... ధ్యానించేదమ్మ ఉయ్యాలో... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబురాలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. పక్కనే ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మల నిమజ్జనం నిర్వహించారు. మణుగూరు మండలంలోని పీవీ కాలనీ, కూనవరం, ముత్యాలమ్మనగర్, సమితి సింగారం, కట్టుమల్లారం, పగిడేరు, చిక్కుడుగుంట, విప్పల సింగారం, గుట్టమల్లారం, విజయనగరం, సాంబాయిగూడెం, రామానుజవరంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒక్క చోట పెట్టి మహిళలు ఆడిపాడారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను చెరువు, కుంటలు, వాగుల్లో వదిలి పెట్టారు. అనంతరం ఒకరికొకరు తులసి ఆకులు, వక్కలు, సత్తుపిండి, బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మళ్ళొచ్చేఏడు... మళ్ళీ రావమ్మా...

- బతుకమ్మా.. బతుకమ్మా.. మాతల్లి బతుకమ్మా..
- శివుని ముద్దుల గుమ్మ గౌరమ్మకు ఘనమైన వీడ్కోలు
- అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు
- పూల వనాలుగా పల్లెలు

**ఆశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :**





అశ్వాపురం మండల వ్యాప్తంగా ఈ నెల 21 వ తారీఖున ఎంగిలిపూవు బతుకమ్మ పండుగ తో మొదలైన బతుకమ్మ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మ తో ముగిసినాయి. మళ్ళొచ్చేఏడు మళ్ళీరావమ్మా అంటూ గౌరమ్మ కు ఘనమైన వీడ్కోలు పలికారు. ఈ తొమ్మిది రోజులు ఊరూవాడా బతుకమ్మ వేడుకలతో మురిసిపోయింది. ప్రధాన కూడళ్లలో, దేవాలయ ప్రాంగణాల్లో, శ్రీదేవి శరన్నవరాత్రుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ సంబురాలు హోరెత్తినాయి. పూలనే దేవతల రూపంలో కొలిచే తెలంగాణా సాంప్రదాయానికి, సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ. తీరొక్క పూలతో తీరుతీరుగా తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పేర్లుగా ,తొమ్మిది రకాలుగా కొలుస్తారు. ఎనిమిది రోజులు ఎనిమిది రకాలుగా గౌరమ్మను పూజించి చివరిరోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా గౌరీ దేవిని పూజిస్తారు. సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు యువతులు, పసి పిల్లల వయసు నుండి పండు ముసలి వరకు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో, బతుకమ్మలు పేర్చుకుని అందంగా బతుకమ్మలను అలంకరించుకొని. ఊరేగింపుగా బయలుదేరి బతుకమ్మలను ఒకచోట పెట్టుకుని, వాటి చుట్టూ తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రసిద్ధిగాంచిన బతుకమ్మ పాటల తోటి కోలాటాలు నృత్యాలతో ఆడి పాడారు. బతుకమ్మా..బతుకమ్మా...మా తల్లి బతుకమ్మా, ఓ పువ్వుల బొమ్మా శివుని ముద్దుల గుమ్మా, అని లయబద్ధమైన అడుగులు వేసుకొంటూ కొలిచారు. పూసిన చెట్టువమ్మా పూలగట్టువమ్మా, బుట్టబొమ్మా, మాతల్లి గౌరమ్మా అంటూ పసుపు ముద్దలతో గౌరీ దేవి అమ్మవారిని తయారు చేసుకొని కుంకుమ బొట్టు అద్ది, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను ప్రసాదంగా ఏర్పాటు చేసుకొని పూజించారు బతుకమ్మ పండుగ చివరి రోజు సందర్భంగా మహిళలు తంగేడు బంతి చామంతి టేకు పూలు తెంపి రంగులద్ది ఇంకా మిగిలిన స్థానిక పూలతో పెద్ద బతుకమ్మలను పేర్చుకొని ఊరేగింపుగా వస్తూ ఉంటే ఊరంతా పూల వనంలా మారిపోయింది. రంగురంగుల బతుకమ్మలతో ఇంద్రధనస్సు నేలకు దిగిందా అనేలా కొనసాగింది ఆ బతుకమ్మల శోభాయాత్ర. బతుకమ్మలన్నీ ఒక దగ్గర పెట్టుకుని ఆటపాటలు ముగిసిన తర్వాత ఆ బతుకమ్మలను ప్రధానంగా బతుకమ్మల పై పెట్టి పూజించే గౌరమ్మలను చివరిసారిగా మా బతుకులను చల్లంగా చూడమ్మా గౌరమ్మా, మా పిల్లాపాపలను ఆశీర్వదించమ్మా అని పూజించి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెరువులలో కుంటలలో ప్రధాన వాగులలో నిమజ్జనం చేసినారు. నిమజ్జనం పూర్తైన తరువాత అమ్మ వారికి పెట్టిన ఇష్టమైన నైవేద్యాలను ఒకరికొకరు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. అధికారుల పర్యవేక్షణ తో, పోలీసుల నిఘా నేత్రాలతో ఎటువంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ప్రశాంతంగా ముగిసినది.

### - కొరవడిన పండుగ నిధులు

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలకు బతుకమ్మ ఘాట్ల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయటానికి నిధులు కొరవడినాయి. అధికారులు శానిటైజింగ్ మంచినీళ్లు లైటింగ్ కొంతమేరకు మాత్రమే ఏర్పాటు చేశారు. సద్దుల బతుకమ్మ అంటే చివరి రోజు హోరెత్తుతుంది మహిళా భక్తులు ప్రతి ఒక్కరు డిజె సౌండ్లను కోరుకుంటారు కానీ ప్రభుత్వం నుంచి అవేమీ ఏర్పాటు చేయటానికి నిధులు లేకపోవడంతో స్థానికంగా ఉన్నటువంటి గ్రామ పెద్దలు చందాలు వేసుకుని ఈ కార్యక్రమాలను నిర్వహించడం విశేషం.




# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎంపిడివో సునీల్ కుమార్

**పినపాక ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపిడివో సునీల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అధికారులు అవగాహన కలిగి, సిబ్బంది సమన్వయంతో ముందకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అనుమానాలు, సందేహాలు, ఇబ్బందులుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# దసరా సెలవు 3న ప్రకటించాలి

-మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :**

దసరా సెలవును అక్టోబర్ 3వ తేదీన ప్రకటించాలని కోరుతూ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం అన్ని గనులు, డిపార్టుమెంట్‌లో హెచ్‌వోడీలకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఏరియాలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక కుటుంబాలు అన్ని ఏరియాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ, మహాత్మాగాంధీ జయంతి ఒకేరోజు అక్టోబర్ 2న రావడం వలన 3న దసరా సెలవు ప్రకటించాలని కోరారు. ఇప్పటికే ఈ విషయాన్ని ఒక లేఖ ద్వారా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరాం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగరా.ఉ, గోలి గంగాధర్‌రావు, జి. శ్రీనివాస్, ఆంథోని, రవి, సందీప్, రవి శంకర్, సుధాకర్, వీఎంరెడ్డి, నాగభూషణం, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్య పర్చాలి

- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్29 :** అన్నింటా ప్రజలను చైతన్య పర్చాలని స్థానిక సంస్థల ఉన్నికల్లో ధీటైన అభ్యర్థులను బరిలోకి దింపాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, అడపా అప్పారావు, యూసఫ్ షరీఫ్, అక్కి నర్సింహారావు, ప్రభుదాసు పాల్గొన్నారు.

# పాలస్తీనకు మద్దతుగా ప్రచారం..

**- తక్షణమే దాడులు ఆపాలి: మధు**



**ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పాలస్తీనా పై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను తక్షణమే ఆపాలని ఇల్లందు పాలస్తీనా సంఘీభావ కమిటీ కన్వీనర్, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు డిమాండ్ చేశారు. పట్టణంలోని గోవింద సెంటర్ వద్ద సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 7న, జరుగు సంఘీభావ ర్యాలీని ప్రజలందరూ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలుగా పాలస్తీనా ప్రజలపై, చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులని చూడకుండా అత్యంత దుర్మార్గంగా ఇజ్రాయిల్ దాడి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక చమురు నిల్వలు కలిగిన పశ్చిమ ఆసియా దేశాలపై పట్టు సాధించడం కోసమే అమెరికా సామ్రాజ్యవాదం కనుసన్నలలో ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రపంచ పటంలో పాలస్తీనాను లేకుండా చేయడం కోసం కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. అయితే పాలస్తీనా ప్రజలు లొంగిపోకుండా తమ నేల కోసం, మనుగడ కోసం, స్వేచ్ఛ జీవనం కోసం పోరాడుతున్నారని కొనియాడారు. పాలస్తీనాలో జరుగుతున్న అన్యాయంపై భారత దేశ ప్రజలు నిలబడి మద్దతు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు. అందులో భాగంగా అక్టోబర్ 7న, ఇల్లందు సింగరేణి గ్రౌండ్ నుండి గోవింద్ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. దీనికి మద్దతుగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కార్మిక, యువజన, విద్యార్థి, మహిళా, ఆదివాసి, గిరిజన, క్రైస్తవ, ముస్లిం, మైనారిటీ సంస్థలు, ఇతర అన్ని వర్గాల మేధావులు పాల్గొని సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కె.సారయ్య, ఆలేటి కిరణ్, కృష్ణ, నాగేశ్వరరావు, వంశీ, సారంగపాణి, సీతారామయ్య, మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పరిసరాల శుభ్రత అత్యవసరం..

**- స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ డా.సతీష్ ఖండేల్వాల్**



**ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు పరిసరాల శుభ్రత అత్యంత అవసరమని స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్, యుగ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డా. సతీష్ ఖండేల్వాల్ తెలిపారు. ఇల్లందు పట్టణంలోని ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ ఏకల అభియాన్ పాఠశాలల జిల్లా కార్యాలయంలో బ్లాక్ బోర్డుల వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. సతీష్ ఖండేల్వాల్, స్వచ్ఛతా హీ సేవా పోస్టర్లను టేకులపల్లి మండలం గుండాల 18 గ్రామ పంచాయితీల్లోని ఏకల అభియాన్ పాఠశాలల ఆచార్యులకు అందజేశారు. విద్యార్థులు, ప్రజలు, గ్రామ పంచాయితీ అధికారులతో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించిన డా. ఖండేల్వాల్, దీని ప్రాముఖ్యతను వివరించారు. "పర్యావరణాన్ని కాపాడటానికి పరిసరాల శుభ్రతే మొదటి దశ. అందరూ కలిసి చేస్తేనే స్వచ్ఛ భారత్ స్వప్నం నెరవేరుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రముఖ్ దేవ్ సింగ్, పూర్తి సమయ కార్యకర్తలు, శిక్ష ప్రశిక్షణా ప్రముఖ్ రాజేశ్వరి, సంచ్ కార్యకర్తలు ప్రమీల, సుశీల, రామయ్య, ఆంచల్, సమితి సభ్యులు అప్పలరాజు, వాసుదేవరావు మొదలైనవారు పాల్గొన్నారు.

# తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణం స్థానిక కొత్త బస్టాండ్ చెందిన సాగర్ తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ. పట్టణంలోని హోటల్ లో పని చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నాడు. కొద్దిరోజుల క్రితం విజయవాడ హోటల్లో పని నిమిత్తము రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలు కింద పడిపోగా తన ఒక కాలును కోల్పోయాడు. సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన తన చిన్ననాటి స్నేహితులకు తెలిసిన వెంటనే మిత్రులందరికీ కలిసి తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేహితులు కదారి వెంకటేష్, వేణు, రాజేష్ , ఉపేందర్, యాసియా, కిషోర్, గద్దం దిలీప్, మధు, రవీందర్ ఆర్థిక సాయం అందించడంలో తోడ్పడ్డారు.ఈ కార్యక్రమంలో కదారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గద్దం శ్రీకాంత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# జే.కే ఓ.సి. పీఓ కృష్ణ మోహన్ రావుకు సన్మానం



**ఇల్లందు అర్బన్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** జే.కే 5 ఓ.సి లో ఏజెంట్ గా పనిచేసి కొత్తగూడెం ఏరియా లోని కార్పొరేట్ కు బదిలీపై వెళుతున్న కృష్ణ మోహన్ రావు ని జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఇతర అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి కృష్ణయ్య మాట్లాడుతూ, కృష్ణ మోహన్ రావు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు జే.కే ఓపెన్ కాస్ట్ లో చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్ననలను పొందారని కొనియాడారు. ఇల్లందు ఏరియాలో పని చేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కార్పొరేట్ ఏరియాలో పి.సి.ఓ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామస్వామి, , కే.ఓ.సి. పి. ఓ గోవింద రావు, ఏ. జి యం. ఇ డి గిరిదర్ రావు ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏ. యస్. ఓ. జాకీర్ హుస్సేన్ డిజియం పర్సనల్ అజ్మీర తుకారం, డిజియం సివిల్ రవికుమార్, డీజీఎం మధుబాబు జెకె మేనేజర్ పులి పూర్ణచంద్రరావు దిలీప్ కుమార్, నాగేశ్వరరావు రాందాసు, రామ్మూర్తి, సతీష్ కుమార్, చిన్నయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మండలంలో అంగరంగ వైభవంగా మండల కేంద్రంతోపాటు ప్రతి పల్లెలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే మహిళలు, చిన్నారులు తీరొక్క పూలను సేకరించి వివిధ రంగులు అద్ది బతుకమ్మను పేర్చి గౌరమ్మను నిలిపి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో బతుకమ్మలను డబ్బు వాయిద్యాలతో ఒక దగ్గరికి చేర్చారు. ఆడపడుచులు చిన్నారు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అందరూ చల్లగా ఉండాలని బతుకమ్మలను మహిళలు తమ సమీపచెరువులు వాగుల్లో గంగమ్మ ఒడికి గౌరమ్మను సాగనంపుతూ పోయి రావమ్మా బతుకమ్మ పోయిరావమ్మా మళ్లీ వచ్చే ఏడాది తిరిగి రావమ్మా అంటూ బతుకమ్మలను వదిలారు. బతుకమ్మ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి ఐ ఎల్ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలి: మాస్ లైన్



**గుండాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా ప్రాంతీయ కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్తాపురం గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రాంతీయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పూనెం మంగయ్య. ఎట్టి రాంబాబు. లు మాట్లాడుతూ. ముత్తాపురం పంచాయతీలో ఏడు గ్రామాలు ఉన్నాయని కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేదలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకో లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు అన్నారు. ముత్తాపురం నుండి మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరం ఉండడం వలన ముత్తాపురం గ్రామపంచాయతీ ప్రజలు మీ సేవ సెంటర్ కు వెళ్లాలంటే ఇబ్బందికి గురవుతున్నారు. అట్లాగే అర్హులైన వారి ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా పంథా. ప్రాంతీయ కమిటీ నాయకులు. గట్టి రమేష్. దుర్గం లక్ష్మీనారాయణ. కొమరం సమ్మయ్య. మోకాళ్ళ సందీప్. ఏల్పు కిట్టు. తదితరులు పాల్గొన్నారు.

# కులాలను పెంచి పోషిస్తున్నది పాలకులే: న్యూడెమోక్రసీ

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** సమాజంలో కులాలను, మతాలను పెంచి పోషిస్తున్నది పాలక ప్రభుత్వాలేనని న్యూ డెమోక్రసీ మండల నాయకుడు నరాటి వెంకన్న ఆరోపించారు. ధనియాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ తండాలో అపార్టీ ఆధ్వర్యంలో జరిగిన కుల నిర్మూల సదస్సులో ఆయన మాట్లాడారు. దళితులపై అగ్రవర్ణ ఆదిపత్య కులాలు నిత్యం దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంకా కులం అనే రాక్షసి సమాజంలో ఉండడం వలన సామాజిక దురాచారం నానాటికి పెరుగుతున్నదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ దాడులు మరింత ఎక్కువ జరుగుతున్నాయని విమర్శించారు. నేడు జరుగుతున్న ప్రేమ వివాహాలు, పరువు హత్యలకి ప్రధాన కారణం కుల వివక్షతే అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కారంచేడు, చుండూరులో నీళ్ల తాగారని అనేకమంది దళితులను ఊచకోత కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేసి కుల నిర్మూలనకు నడుము కట్టిన జ్యోతిబా పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామిక విప్లవంతోనే కుల రహిత సమాజం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. కులాంతర వివాహాలకు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పగడ్బందీగా అమలు చేయాలని, ముస్లిం, గిరిజన, మైనారిటీ వర్గాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకులు కూడా ఆ దిశగా కుల రహిత సమాజం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో నాయకులు తిరుపతి, రాందాస్, నరసయ్య, మంగీలాల్, భద్రయ్య, వెంకన్న, మోహన్ తదితరులు ఉన్నారు.



## సరస్వతి దేవి రూపంలో అమ్మవారు

*దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలోవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురష్కరించుకొని అమ్మవారు సోమవారం సరస్వతిదేవి అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మహిళలచే సహస్రనామస్తోత్రములతో కుంకుమ అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలు జరిపారు.ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగాఉత్సవాలను పురష్కరించుకొని నేడు అనగా మంగళవారం అమ్మవారి సన్నిధిలోభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ కోరింది.

## కుల రహిత సమాజం కోసం పోరాడుదాం: అమర్లపూడి




*దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

మహాత్మ జ్యోతిరావు పూలె సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసంపోరాడుదామని సిపిఐఎంఎల్ మాస్ క్లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఅమర్లపూడి రాము పిలుపుననిచ్చారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుమండలంలోని గండుగలపల్లి గ్రామంలో జరిగిన సదస్సులో అమర్లపూడి మాట్లాడుతూఉన్నత కులాలుగా చెప్పుకుంటున్న వారు తమ పేర్ల వెనకాల తోకలుతగిలించుకుంటే, కుల పీడితులు సహితం కులం తోకల్ని తగిలించుకోవడం కులంపోకుండా చేయడమేనన్నారు. ప్రభుత్వాలు సహితం ఓట్ల కోసం కుల రాజకీయాలకుపూనుకుంటుదని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయ, కుల ఉచ్చులో పేదలు, శ్రమజీవులుపడకూడదని అన్నారు. బిజెపి సహితం అగ్రవర్ణాల పక్షం నిలబడి మనువాదంను అమలుచేయడానికి పూనుకొంటునదని అన్నారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కులఉన్మాదంకు వ్యతిరేకంగా పోరాడవల్సి నఅవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.కులరక్కసిని తరిమి వేయడానికి ప్రధానంగా యువత ముందు వరసలో కంకణ బద్ధులుకావాలి అని ఆయన యువతకు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొడం దుర్గమ్మ,కుర్సం ముత్యాలరావు, వగ్గెల ప్రసాద్, కీసరి వెంకటేష్, ఆదినారాయణ,మోహన్‌రావు, మురళి, ప్రభుదాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు సోమవారం 8వరోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికిఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పలు రకాల పూలతో తయారు చేసినబతుకమ్మలను ఆలయానికి యువతులు, మహిళలు పెద్ద ఎత్తున తీసుకువచ్చారు.బతుకమ్మల చుట్టూ బతుకమ్మలతో ఆడపాడి సందడి చేశారు. అనంతరం వాటిని చెరువులో నిమజ్జనం చేశారు.

## 18వ రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలలో గిరిజన వసతి గృహాలలో పనిచేస్తున్న దినసరి కార్మికుల తమసమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 18 వ రోజుకుచేరుకుంది. సోమవారం డైలీ వేస్ వర్కర్స్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయం లో తమ డిమాండ్లు ప్రభుత్వానికి తెలియపరచాలని కోరుతూ ఎమ్మెల్యేజారే ఆదినారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులుబత్తుల శ్రీను, సిఐటియు నాయకులు మురహరి రఘు మాట్లాడుతూ దినసరి కార్మికులుగిరిజన ఆశ్రమ వసతి గృహాలలో ఇంతకాలం పేద పిల్లలకు వంట నిర్వహణ చేసిపెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 64 ను తీసుకొచ్చి రూ.11 వేలరూపాయలు వేతనం తీసుకోవాలి అని చెప్పడం ఆదివాసి కార్మికులను బలహీనవర్గాలకార్మికులను అవమానపరచడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, నాగమణి,శ్రీను, అరుణ, దాసు, అప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15కోట్లు నిధులు మంజూరు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15కోట్ల నిధులు మంజూరి కాబడినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానికప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణపాల్గొని మున్సిపాలిటీ పరిధిలో గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. అనంతరంవిలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్తమున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఈనిధులతో నూతన మున్సిపాలిటీ భవనం, ఆధునిక మున్సిపల్ మార్కెట్, పబ్లిక్‌టాయిలెట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధి, దొంతికుంట చెరువు నందు సీసీరోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టబడనున్నామని తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, మందలపల్లి, చంద్రుగొండ బస్ స్టాండ్ ల అభివృద్ధికోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను ఎమ్మెల్యే తెలియజేసారు. అలాగేనియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు రైతుల కోసం పంట పొలాలకువెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం కూడానిధులు సమీకరించామని త్వరలోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, తహశీల్దార్ రామకృష్ణ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పలు శాఖల అధికారులు మండల నాయకులు జూపల్లిప్రమోద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి !! ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధంకావాలిఅని అ శాసనసభ్యులుజారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ప్రకటించినవేళ అశ్వారావుపేటనియోజకవర్గకాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదుమండలాల కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు, పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు, కాంగ్రెస్‌పార్టీఅనుబంధ సంఘాలు, మాజీ సర్పంచ్ లు, మాజీజడ్పీటీసీలు, మాజీఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, మహిళాకాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీసెల్,బీసీసెల్, మైనార్టీసెల్, కిసాన్ సెల్ అధ్యక్షులు, సేవాదళ్‌కాంగ్రెస్, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇళ్లకమిటీ సభ్యులు, సోషల్‌మీడియా కోఆర్డినేటర్స్ అందరు ఎన్నికలకు సిద్ధం కావాలని జారె పిలుపునిచ్చారు.




## నాణ్యతకు తిలోదకాలు నాసిరకం పనులతో డివైడర్ లో పగుళ్లు



*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :*

దమ్మపేట సెంటర్ లైటింగ్ డివైడర్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించింది. డివైడర్ నిర్మాణం పూర్తి కాకముందే డివైడర్ లో పగుళ్లు వచ్చేయి. అధికారుల పర్యవేక్షణా లోపంతో పనులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. కొన్ని నెలల క్రితం మందలపల్లి లో నాసిరకంగా డివైడర్ నిర్మాణం ఉందని పనులను గ్రామస్తులు నిలిపివేశారు. ఆనాడు అధికారుల పనులు పరిశీలించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ మందలపల్లి లోని డివైడర్ పనులను పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డివైడర్ పనుల్లో రాజీ పడొద్దని పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఆనాడు అధికారులను హెచ్చరించారు.ఎమ్మెల్యే హెచ్చరించిన డివైడర్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించింది. డివైడర్ నిర్మాణ పనులు ఇలాగే కోనసాగితే ప్రారంభించకుండానే డివైడర్ నిర్మాణం కూలిపోయే అవకాశం ఉందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం పనులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డివైడర్ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్బన్ కాలనీలో అన్న సమారాధన

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



:దసరా పండుగ పురస్కరించుకొని అర్బన్ కాలనీ రామాలయంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమవారం బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామాలయంలో బతుక మ్మలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంప్రదాయ దుస్తులతో మహిళలు, పిల్లలు బతుకమ్మ ఆట పాటలతో సంబరాలు జరుపుతున్నామని తెలిపారు. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ సభ్యులు, బతుకమ్మ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖరారైన రిజర్వేషన్లు పావులు కదుపుతున్న ఆశావాహులు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ ముగిసింది. మండలంలో జడ్పీటిసి, ఎంపీటీసీ, ఎంపీపీ, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు రిజర్వేషన్లు ఎన్నికల తేదీలు ఎంపీడీవో కార్యాలయం అధికారికంగా విడుదల చేయడంతో మండల వ్యాప్తంగా ఒక్కసారిగా స్థానిక ఎన్నికలు హడావుడి మొదలైంది. మేజర్ పంచాయతీ అయినా దమ్మపేట సర్పంచ్ పదవి బీసీ లేడీ కావడంతో ఆశావాహులుపావులు కదుపుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు, బిఆర్ఎస్ నాయకులు బలమైన అభ్యర్థులను వెతిక పనిలో పడ్డారు. ఎవరికి వారు సామాజిక వర్గాలుగా ఓట్ల గుర్తింపు ఇతర లెక్కల కట్టడంతో కొంత మంది నాయకులు నిమగ్నమయ్యారు. అధికార పార్టీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సర్పంచ్ గా ఎవరు పేరు సూచిస్తారో అని ఆశవాహులు ఎదురుచూస్తున్నారు. ఒకవేళ అనుకున్న సామాజిక వర్గానికి సర్పంచ్ పోటీకి స్థానం దక్కకపోతే పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తారా లేదా అనే సందిగ్ధంలో ఉన్నారు. బిజెపి స్థానిక సంస్థలు, ఎంపీపీ ,జడ్పిటిసి, సర్పంచ్ పదవులకు పోటీలో తప్పనిసరిగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. జనసేన, తెలుగుదేశం పార్టీలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జడ్పిటిసి,ఎంపీపీ,సర్పంచ్ ఎన్నికలలో రసవత్తర పోరు తప్పదు.

## శ్రీరామ్ నగర్ తండాలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



*కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ తండాలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా సోమవారం రాత్రి అమ్మవారి మండ పంలో మహిళలు కుంకుమ పూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సరస్వతి దేవి అలంకారంతో దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇచ్చింది. విద్యార్థులు దేవి అనుగ్రహానికై విశేష పూజలు జరిపా రు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు


*కారేపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



సింగరేణి మండలంలోబతుకమ్మ వేడుకల్లో చివరి రోజున సోమవారం అన్ని గ్రామ పంచాయతీల్లో అంగరంగ వైభవంగా మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. మండల పరిధిలోని మాదారం రామాలయంలో అన్ని వర్గాల కు చెందిన మహిళలు రంగురంగుల పూలతో అమర్చిన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు వేడుకలు నిర్వహించారు. 'సద్దుల బతుకమ్మఖి లేదా ఖిపెద్ద బతుకమ్మఖిగా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సద్దుల బతుకమ్మను నిర్వహించారు. మహిళలు పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చే. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేశారు మండలంలో ఎక్కడ విన్న బతుకమ్మ పాటలే. తీరొక్క పువ్వులతో పేర్చే బతుకమ్మ సంబురాలతో మండలంలో సందడి నెలకొంది. తొమ్మిది



రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ



పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. చివరిరోజు సద్దుల బతుకమ్మ... సందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది. ఊరూవాడలు పూలవనా లుగా మారాయి. వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. పెత్రామాస నుంచి దుర్గాష్టమి వరకు తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తూ.. మహిళలు ఆడుతారు. బతుకమ్మ వేడుకల్లో ప్రతి రోజూ.. ఓ ప్రత్యేకత. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పిస్తారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే ఎంపీటీసీగా సేవలను అందిసా

*కారేపల్లి: సెప్టెంబర్ 29 ప్రభాత వా*



క్షాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆశీస్సులతో సింగరేణి 2 ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు తాను సిద్ధముగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సపావట్ నాగులు నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బీసీలకు 42!! రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి ఆయన స్వాగతించారు. ఈ క్రమంలో సింగరేణి టు ఎంపీటీసీ ఎస్టీ రిజర్వుడు కావడంతో ఈసారి ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో ఉండి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, అనేక సందర్భాల్లో పేదవారు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి అండగా నిలబడే క్రమంలో తోచినంత సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో ఇప్పటికే ప్రజల యోగ క్షేమాలలో భాగస్వాముడిగా ఉండి ముందుకు నడుచు కుంటున్నట్లు ఆయన తెలిపారు. మధ్యతరగతి కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న రాందాస్ నాయక్ రాజకీయాల్లో తనకు ఆదర్శం అని అన్నారు.

## సింగరేణి ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి


*కారేపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సింగరేణి గ్రామపంచాయతీలో ఎస్సీ సామాజిక వర్గం జనాభా అధికంగా ఉందని పంచాయతీలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఒకదానిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సింగరేణి మండలం లో 16 ఎంపీటీసీలలో ఒక స్థానం కూడా ఎస్సీలకు కేటాయింపు జరగలేదని వినతిలో తెలిపారు. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లలో సింగరేణి మండల ఎస్సీలకు అన్యాయం జరిగిందని దాన్ని సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఆదెర్ల రాములు, సింగరేణి మండల కన్వీనర్ బోగిళ్ళ వెంకటేశ్వర్లు, నాయకులు సోమందుల నాగరాజు, ఎర్రబెల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## రామారావు మృతి తీరని లోటు: గోపాల్ రెడ్డి

*కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొత్త లింగాల వాస్త వ్యులు గొడవర్తి రామారావు (పంతులు) చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పూలమాల వేసి సోమవారం నివాళుల ర్పించారు. వారి కుటుంబ సభ్యులు గొ డవర్తి శ్రీనివాసరావు, నాగేశ్వరావు లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయ కులు తోటకూరి శివయ్య తదితరులు పా ల్గొని నివాళులర్పించారు. రామారావు మృ తి తీరని లోటు అని పేర్కొన్నారు.

## వృద్ధులకు సన్మానం

**నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

స్థానిక సి ఎస్ ఐ చర్చిలో సోమవారము స్త్రీల మైత్రి పండగను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఆర్. రవీందర్ వృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరేట్ సెక్రటరీ థామస్ బోరుగడ్డ, కరుణాకర్, సుదీప్, సుధా, సృజన్, శ్యామల, లక్కీ, విజయ, చారి తదితరులు పాల్గొన్నారు.






## మహిళలకు చీరలు పంపిణీ చేసిన వెగ్గలం

*కామేపల్లి, సెప్టెంబర్ ప్రభాతవార్త:*



కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాల పురం కు చెందిన వెగ్గలం సత్యనారాయ ణ మహిళలకు ఆదివారం చీరలు పంపి ణీ చేశారు. బతుకమ్మ, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు వెగ్గలం సత్యనారాయణ దంపతులు చీరలు పం పిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు, యువ కులకు కోలాటం సామాగ్రిని స్వచ్ఛందంగా అందజేశారు. కామేపల్లి, గోపాలపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అజ్మీర హరినాయక్, అజ్మీ ర రాజు నాయక్, కన్నమాల వెంకన్న, కొర్ర శంకర్, అజ్మీర రమేష్, మండ్రు మురళి, అజ్మీర కుమార్ పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసిన వెగ్గలం సత్యనా రాయణ లలిత కుమారి దంపతులను వారు అభినందించారు. వారి దాతృత్వా న్ని ప్రశంసించారు.

## రేచర్ల మల్లేశ్వరి కి సన్మానం..

*!వైరా సెప్టెంబర్ 29 ప్రభాతవా*



వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రేచర్ల మల్లేశ్వరి కి టీపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఘనంగా సన్మానించారు. అనంతరం వ్యవసాయ డైరెక్టర్ రేచర్ల మల్లేశ్వరి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గట్ల రంగారావుకి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవికి న్యాయం చేస్తానని ఒక రైతుబిడ్డగా, రైతుల పక్షాన నిలబడుతానని రైతులు పండించిన ప్రతి గింజను, కొనుగోలు చేసే విధంగా సహకరిస్తానని అన్నారు. వ్యవసాయ పంటను నిల్వ చేయడానికి గోదాం లో కావాల్సి న సౌకర్యాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. కట్ల రంగారావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, నార్ల రమేష్, దగ్గుపాటి వీరరాజు, భాస్కర్, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రామారావు, ఆది శ్రీకాంత్ (బాబి), రేచర్ల పుల్లయ్య, రేచర్ల ప్రభాకర్ రావు, రేచర్ల రాముడు, రేచర్ల సాయిరాం, వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయంలో సరస్వతీ పూజలు



*కారేపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కోట మైసమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో సోమవారం విద్యార్థులకు ఉన్నతి కోసం సరస్వతీ పూజలను ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు విజయలక్ష్మి ్మ దంపతులు నిర్వహించారు ఉదయం సమయంలో. వేదమంత్రాల మధ్య ఆలయ పూజారులు సుప్రభాతము, మంగళ వాయిద్యాలు, గణపతి పూజ, పూణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, రక్షా బంధనం, కళశ స్థాపన, అంకురారోపణ, అఖండ దీపారాధన, ఋత్విక్ వర్ణము, గోపూజ వేదపారాయణం, చండి పారాయణం, పూర్తి చేశారు. అదేవిధంగావిద్యార్థినీ విద్యార్థులచే సామూహిక సరస్వతి పూజ నిర్వహించారు.

# పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి...

## - అభ్యర్థులు వేటలో రాజకీయ పార్టీ నాయకులు...




సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించింది. రాష్ట్రంలో ముందుగా ఎంపీటీసీలు జడ్పిటిసిలు కు ఎన్నికలు నిర్వహించాలని వచ్చే నెల 9వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ఈ ఎన్నికలు రెండు విడతల్లో అక్టోబర్ 23 అక్టోబర్ 27న పోలింగ్ నిర్వహించ ఉన్నామని, వీటి ఫలితాలు నవంబర్ 11వ తేదీన అనిఎన్నికల కమిషన్ ప్రకటించింది. అలాగే గ్రామపంచాయతీ సర్పంచులు ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశఅక్టోబర్ 17 నామినేషన్, 31 పోలింగ్, రెండో దశ 21వ తారీకు నామినేషన్ నవంబర్ నవంబర్ నాలుగో తారీఖు పోలింగ్, మూడో దశ 25 నామినేషన్ నవంబర్ఎనిమిదో తేదీన పోలింగ్ లతో జరిగే ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికలు అదే రోజున ఫలితాలు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనలో విడుదల చేశారు.

## - అభ్యర్థులు వేటలో పార్టీలు...

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ పార్టీ నాయకు లు ఆయాస్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టటానికి పార్టీ నాయకులు కసరత్తు ప్రారంభించారు. ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచి అభ్యర్థుల రిజర్వేషన్ల విషయంలో జనరల్ అభ్యర్థులకు తగినన్ని స్థానాలు రాకపోవడంతో అన్ని రాజకీయ పార్టీల్లోనే జనరల్ అభ్యర్థులు నిరాశా నిస్పృహల్లో ఉన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు ఎన్నికలు ఏడాది క్రితం జరగాల్సి ఉండగా ప్రభుత్వం జాప్యం చేస్తూ సోమవారం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ పార్టీ నాయకులుఅప్రమత్తమయ్యారు. ప్రతి ఎన్నికడబ్బుతో కూడుకోవటంతో ఈసారి డబ్బులు ఖర్చు చేయడానికి కూడా ఎవరో ముందుకు రావడానికి సాహసించటం లేదు. ఈసారి ఎక్కువ శాతం గ్రామాల్లో ఎన్నిక జరగకుండా ఏకగ్రీవంగా జరుపుకుందామని ఆలోచనలో రాజకీయ పార్టీల్లో కొనసాగుతుంది. ఏకగ్రీవాలు కానిపక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ, బిజెపి, సిపిఐ సిపిఎం పార్టీలు ఈ ఎన్నికల్లో పోటీచేయటానికిసన్నద్ధమవుతున్నారు. ఎన్నికలంటే జరిగితే సర్పంచ్, జడ్పిటిసి,ఎంపీటీసీ, ఎన్నికలు గ్రామాల్లో రసవత్తరంగా జరిగే విధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# సింగరేణిలో మూడవ తారీకు హాలిడే ప్రకటించండి



సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

సింగరేణి వ్యాప్తంగా దసరా పండుగను కార్మిక వర్గం మూడవ తారీకు జరుపుకొనుటకు ఉత్సాహంగా ఉన్నారని యాజమాన్యం మూడవ తారీకు హాలిడే ప్రకటించాలని ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘం సత్తుపల్లి జె.వి.ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్విఆర్ ప్రహ్లదుకు సోమవారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. మైన్సులలో, ఓసీలలో, డిపార్ట్మెంటులలో మెమోరాండాలు ఈ సందర్భంగాఇవ్వడం జరుగుతుందని ఆ సంఘం నాయకులు తెలిపారు . అందులో భాగంగానే సత్తుపల్లి జేవీఆర్ఓసిలో బ్రాంచి సెక్రటరీ సముద్రాల సుధాకర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ సూర్య ప్రకాష్,పిట్ సెక్రటరీ నరసింహారావు. కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ కిషోర్, సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ ప్రసాద్ ఆయా డిపార్ట్మెంట్లు, ఓసీల మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ ఆయా కమిటీల నాయకులు, డెలిగేట్స్ మెమోరాండాలు అందించారు.

# సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షర అభ్యాసాలు...

## - హాజరైన ఎమ్మెల్యే దంపతులు...



సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

దసరా నవరాత్రులు సందర్భంగా సత్తుపల్లి జెవిఆర్ పార్కు సమీపంలో ఉన్న సరస్వతి అమ్మవారి దేవాలయంలోసోమవారంచిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వ్యక్తిగత సహాయకుడు బత్తుల భరత్ కుమార్ కుమారుడు, ఎమ్మెల్యే డ్రైవర్ వంగల ప్రకాష్ గౌడ్ కుమారుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మిశెట్టి గణేష్ కుమారుడుల అక్షరాభ్యాసాన్ని ఎమ్మెల్యే దంపతులచే నిర్వహించారు. పట్టణంతోపాటు పలు గ్రామాల నుంచి దాదాపు 200 మంది చిన్నారుల కో అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ భాష పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, తదితరులతోపాటు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మలాట



కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

కల్లూరులోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాల నందు సోమవారం వైద్యులు రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది బతుకమ్మలు ఆడారు. పోయి రావమ్మా పోయి రావమ్మా బతుకమ్మ అంటూ సిబ్బంది ఆటపాటలతో తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా బంతిపూల బుట్టతో ఉన్న చుట్టూ కోలాటం పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్ సిబ్బంది ఆసుపత్రి కార్మికులు వంశి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బియ్యం , ప్రసాద సామాగ్రి వితరణ



కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘము జిల్లా అధ్యక్షులు, కల్లూరు పట్టణ వాస్తవ్యులు పసుమర్తి చందర్ రావు సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. నవరాత్రుల, బతుకమ్మ ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొని పులిహోర, చక్ర పొంగలి ప్రసాదం కొరకు బియ్యం , ప్రసాద సామాగ్రి వితరణ చేశారు. వారి కుటుంబం మీద అమ్మవారి ఆశీస్సులు సదా ఉండాలని కళ్యాణ్ వెంకటేశ్వరావు, కుంచాల గురువయ్య, కృష్ణ, నాయకులు ఆకాంక్షించారు.




# జే.వి.యర్ ఓసిలో ముందస్తు దసరా సంబరాలు...

## - అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు..

సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



సింగరేణి జలగం వెంగళరావు ఉపరితల గనికార్యాలయంలో దేవి నవరాత్రుల వేడుకలు ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లద ఆధ్వర్యంలో సోమవారం అంబరాన్ని అంటాయి. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించి సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబాలకుస్వయంగావిందు భోజనం వడ్డించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి తమ వృత్తి ధర్మం నిర్వహిస్తున్న కార్మికులకు దుర్గామాత తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు ఎమ్మెల్యే దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.వి.యర్ ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.యం బి.రాజేశ్వరరావు, ఎస్.ఓ.ఎం జి.కళ్యాణ్ రామ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, సంక్షేమ అధికారి కే.దేవదాసు, ఎస్.ఈఎం.శ్రీనివాస్, జి.పూర్ణచంద్రరావు, యూనియన్ ప్రతినిధులు దారా భీమయ్య జి.నరసింహారావు, ఎస్.సుధాకర్, టి.క్రాంతి కుమార్, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...

## - సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ...

సత్తుపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇయ్యాలని ముఖ్యంగా ద్వారకాపురి కాలనీలో ఇళ్ల స్థలాలు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు పంపిణీ చేయాలని సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోతున్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించి వారి నాదుకోవాలని కోరుతూ సిపిఐ సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ పున్నం సత్యనారాయణకు సోమవారం వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి పట్నంలో వేలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు కుటుం బాలు నివాసం ఉన్నాయని గత టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూములు పేరుతో పేదలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పట్నంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎరజాల రాజశేఖర్ శేఖర్, కాలనీ శాఖ అధ్యక్షుడు సీమోను నాగరాజు, మహేష్, కాసిం, మాలతి,పద్మ తులసి, మాణిక్యం,నాగన్న సూరయ్య శ్రీదేవి, వెంకటమ్మ రమణమ్మ సుబ్రహ్మణ్యం బ్రహ్మం చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక సంస్థల ఎన్నికల విషయమై పార్టీ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. మండలం లోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు



బిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన చెప్పారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బిఆర్ఎస్ తో కలిసొచ్చే పార్టీలతో పొత్తుకు సిద్ధమని ఆయన చెప్పారు. స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఓట్ల ను అభ్యర్థించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాసరావు, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి వేణుబాబు, కాసాని నాగేశ్వరరావు, మహమ్మద్ వాజిద్, గొలుసు రవి, షేక్ . హుస్సేన్, శాఖమూరి సతీష్ , కమదన ప్రవీణ్, కోటి శ్రీనివాసరావు, యాతాకుల భాస్కర్, శీలం వెంకటలక్ష్మి, సోడేపొంగు ప్రశాంత్, గడ్డం లక్ష్మయ్య, సాయిని సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంఖుస్థాపన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించారు. అమ్మగూడెం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. కొర్లగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి మృతిని పురస్కరించుకొని ఆయా కుటుంబాలను ఆయన పరామర్శించారు. కోనాయిగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో సీసీ రోడ్ల కు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు వివిధ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు అందజేశారు. అలాగే అమ్మగూడెంలో మంత్రి పొంగులేటి





శ్రీనివాసరెడ్డిని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్ , లక్కం ఏడుకొండలు, నెల్లూరి భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, కొత్తపల్లి సుబ్బయ్య, జెర్రిపోతుల అంజిని, అడపాల రామారావు, నల్లాని మల్లిఖార్జున్రావు, నంబూరి రామారావు, యర్రబోయిన నర్సయ్య, పెంటమళ్ల పుల్లమ్మ, కొచ్చెర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని పుష్పావతి, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మినేని విజయ్ బాబు, కడియాల నరేష్, ఇస్లావత్ బాలాజీ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**కూసుమంచి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** తల్లాడ మండల కేంద్రంలో అక్టోబర్ 11న జరగబోయే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్కొక్క కార్మికుడికి 18 నెలల వేతనం రూ.2 వేల రూపాయల చొప్పున రూ.36000 వేల రూపాయలు కోత పెట్టి, ఇచ్చే వేతనాలు, బిల్లులు 10 నెలలు, 12 నెలలు పెండింగ్ పెట్టి వంట కార్మికులను అప్పుల పాలు చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 20



నెలలు అయింది. అయినా వారి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మికులకు ఈ.యస్.ఐ, పీ.యఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పిల్లలకు ఇచ్చే మెనూ పెంచాలని కోరారు. ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.25లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు నిత్యావసర సరుకులు వంట గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలి. కార్మికులకు మెరుగైన సౌకర్యాల కోసం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తు లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్ పోరాటాలే లక్ష్యంగా ఈ మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ మహాసభలకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరవుతారని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి నరసింహా, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కూసుమంచి మండలం అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణ కుమారి, నాయకులు లావణ్య, నందిని పాల్గొన్నారు.

# ముచ్చర్లలో బతుకమ్మ వేడుకలు

**కామేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త :** బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో మహిళలు సోమవా రం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలు ఒక వద్ద పేర్చి బతుకమ్మ పాటలు పాడు తూ సందడి చేశారు. ఈ సంద ర్భంగా లూసీ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగా ణ సంస్కృతికి ఎంతో ప్రత్యేక మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొ న్నారు.






## ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

### ఆదర్శంగా నిలిచిన చేకూరి కుటుంబ సభ్యులు

**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవా**



చనిపోయిన కొద్ది సమయంలోనే తన తండ్రి నేత్రాలను నేత్రాన్నిధికి దానం చేసిన మృతుడు కుటుంబ సభ్యులు సభ్యులు గ్రామ ప్రజలకు బంధువులకు ఆదర్శంగా నిలిచారు పూర్తి వివరాల్లోకి వెళితే ఎదలాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమల్ల గ్రామానికి చెందిన చేకూరు తిరుపతయ్య వయస్సు 75 అనారోగ్య కారణంగా సోమవారం తెల్లవారుజామున గ్రామంలో మృతి చెందడం జరిగింది తిరుపతయ్య బతికి ఉన్న సమయంలో నిత్యం తన వంతు పరోపకారం చేయిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు అయితే తన తండ్రి చనిపోయిన తర్వాత సైతం అదే వారు వాడి కొనసాగించాలని ఉద్దేశంతో మృతుడి కుమారులు చేకూరి గోపాలరావు నాగేశ్వరరావు నరేంద్ర కుమార్ కుమార్ కాంపాటి పుల్లమ్మ లు తమ పూర్తి అంగీకారంతో కొట్టా సరిత లయన్స్ క్లబ్ నల్గొండ వారి ప్రోత్సాహంతో చనిపోయిన కొద్ది వ్యవధిలోని ఖమ్మం నేతల నిధికి తన తండ్రి నేత్రాలను దానం చేశారు మృతుడు కుమారులు తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు బంధువులు మృతుడు కుటుంబ సభ్యుల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మ ఉత్సవాలను సోమవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో మహిళలు అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగు, రంగుల పూలతో భారీ సైజులో అలంకరించిన బతుకమ్మలను మహిళలు, యువతులు ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సద్దుల బతుకమ్మను సందర్శించి ప్రసంగించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అంటూ వారు కొనియాడారు. బతుకమ్మ ఉత్సవాల ముగింపు అనంతరం, బతుకమ్మలను చెరువులు, సాగర్ కాలువలలో నిమజ్జనం చేశారు. భైరవునిపల్లి గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఆ గ్రామ ప్రముఖులు గో శ్రీనివాసరావు, బాలిన కృష్ణంరాజు, కనకబండి సీతారాములు, గుండపనేని లక్ష్మణరావు, కనకబండి రామయ్య, నూక హనుమంతరావు,మరికంటి రమేష్, పోలంపల్లి నారాయణ, గండు సైదులు, ముత్యల వెంకటేశ్వరరావు, మల్లేబోయిన శ్రీనివాస రావు, మరికంటి ఉమారాణి, బుర్ర విజయమ్మ, విలివేరు రేణుబాబు, బుర్ర నాగభూషణం,గోపి ఉపేందర్, ఆలేటి మహేష్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇక గ్రామాల్లో ఎన్నికల సందడి

### బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్న ఆశావాహులు

**కామేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆశావాహు లు సిద్ధమవుతున్నారు. తొలుత ఎంపీపీ, జడ్పిటిసి స్థానిక ఎన్నికలకు నగారా మో గింది. దీంతో సోమవారం నుంచే మండ లంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈనెల 9న ఎన్నికలకు నోటిఫికేషన్ రా నుంది. ఫలితాలతో ప్రక్రియ పూర్తవుతుం ది. అయితే బరిలో నిలిచేందుకు అనేక మంది ఆశావహులు సిద్ధమవుతున్నారు. ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకు నే పనిలో వారు పడ్డారు. అటు ఎవరికి మద్దతివ్వాలనే దానిపై ఓటర్లలో చర్చలు మొదలయ్యాయి. దీంతో నెల రోజులు పాటు గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొన నుంది.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికలు

### కలెక్టర్ అనుదీప్

### “ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

### ధాన్యం-పత్తి కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు

### అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్29: స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసినందున ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలక పాత్ర పోషించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కఠినంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన ఇబ్బందులు మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీను గడువులోగా పూర్తి చేయాలని, పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచిస్తూ, ప్రస్తుతం క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, అక్టోబర్ 5 లోపు పూర్తి చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో



అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలు

### ప్రజావాణి ద్వారా పరిష్కారం అందిస్తాం..

### కలెక్టర్ అనుదీప్

ప్రభాతవార్త,ఖమ్మం, సెప్టెంబర్29 : జిల్లా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరి ంచడంలో భాగంగా ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భ ంగా వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, ఖమ్మం నగరానికి చెందిన సాంబశివరావు, వ్యాపారుల అర్జీలను స్వయంగా స్వీకరించిన కలెక్టర్, సంబంధిత విభాగాలకు రాసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజావాణి ప్రభావవంతంగా కొనసాగించాలనే సంకల్పాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

### ఏటిసీలు విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు దోహదం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### రుద్రంపూర్లో ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే



రుద్రంపూర్, సెప్టెంబర్29 ప్రభాతవార్త : వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా, 4 ఇంక్లైన్లో అధునాతన సాంకేతిక కేంద్రం (ఏటీసీ)ని సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ఏటీసీల్లో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల యువతకు, విద్యార్థులకు ఏటీసీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటిఐలను ఏటిసీలుగా మారుస్తూ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగున అభినందించారు. ఏటీసీల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అయిందించడం ద్వారా రాష్ట్రము టెనాలజీ హబ్ గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రాన్ని యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులూ తోట రాజు, ప్రిన్సిపాల్ గొనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.



## రసవత్తరంగా తిరుమలాయపాలెం రాజకీయం

### చక్రం తిప్పుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..?

### ఖమ్మం జెడ్పిటిసి చైర్మన్ కూర్చీని కైవసం చేసుకునేందుకు మంత్రి పొంగులేటి వ్యూహాత్మక నిర్ణయం.!

### తిరుమలాయపాలెం స్థానిక జడ్పిటిసి రిజర్వేషన్ కు స్థానికేతర నాయకురాలు బానోత్ విజయ భాయ్

### జడ్పిటిసి స్థానానికి స్థానికేతర నాయకురాలును ఎంపిక చేయడంతో కాంగ్రెస్ స్థానిక నాయకుల అసంతృప్తి.!

### అక్టోబర్ 8 వరకు ఆగిన అనంతరం తమ కార్యాచరణను వెల్లడించేందుకు కాంగ్రెస్ నాయకుల రహస్య మంతనాలు.?

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వంతోపాటు ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం రాష్ట్రంలో ఎంతో ఆసక్తికర పరిణామ చోటుచేసుకుంది. తెలంగాణ స్థానిక ఎన్నికలకు కమిషన్ నోటిఫికేషన్ సోమవారం విడుదల చేయటంతో తిరుమలాయపాలెం మండలంలో రసవత్తర రాజకీయం చోటుచేసుకుంది. ముఖ్యంగా మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో ఎక్కువ శాతం బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉండటం అందరూ బీసీకి ఎంపీపీ, జడ్పిటిసి రిజర్వేషన్ అవుతుందని భావించినప్పటికీ, తిరుమలాయపాలెం జడ్పిటిసి స్థానానికి ఎస్టీ రిజర్వేషన్ కావటం కోసం మెరుపు. దీనిలో భాగంగానే స్థానిక కాంగ్రెస్ నాయకులు పోటీ చేసేందుకు స్థానిక గిరిజన నేతల సతీమణుల ముందు ఉంచే క్రమంలో, స్థానిక కాంగ్రెస్ గిరిజన నేతలు మల్ల గుల్లాలు పడే సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయం స్థానిక నేతల్లో పిడుగు లాంటి వార్త ప్రతి ఒక్కరి మనసుని ఆలోచింపజేస్తుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విహాత్మక పరిణామం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ ఎస్సీ రిజర్వ్ కావడంతో మంత్రి పొంగులేటి కి అత్యంత సన్నితంగా ఉన్న వైరా స్థానిక కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయభాయిని తిరుమలాయపాలెం జడ్పిటిసి అభ్యర్థిగా నిర్ణయించేందుకు మంత్రి పొంగులేటి స్థానిక నాయకులతో పాలేరు క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్ణయంతో స్థానిక గిరిజన కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న స్థానిక నాయకులను కాదని స్థానికేతర నాయకురాలను బరిలోకి దింపాలనుకోవడం సరైన నిర్ణయం కాదని భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై కోర్టు అక్టోబర్ 8 వరకు రిజర్వేషన్ పై తుది నిర్ణయం వెల్లడిస్తామని చెప్పడంతో ఆసక్తికరంగా తిరుమలాయపాలెం జడ్పిటిసి స్థానం మారింది. స్థానిక కాంగ్రెస్ గిరిజన నాయకులు రహస్య మంతనాలు జరుపుతూ అక్టోబర్ 8 తర్వాత తమ తుది నిర్ణయం చెప్పేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి ఎస్సి మహిళకు రిజర్వ్ కావడంతో మండలంలో ఇంకొక ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే మండలంలో ఎస్సీ ఎంపీటీసీ మహిళ స్థానాలు పిండిప్రోలు, తిరుమలాయపాలెం, ధమ్మాయిగూడెం, బీరోలు, నాలుగు ఎస్సీ రిజర్వేషన్లు కాగా ఎస్సీ మహిళా అభ్యర్థులు రంగంలోకి దిగేందుకు ఆసక్తిగా పరిణామం చోటుచేసుకుంది. తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ అశోక్ సతీమణి సుమలత, జూపెడ గ్రామానికి చెందిన లంజపల్లి శ్రీనివాస్ సతీమణి రజిత, కొక్కిరేణి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ అంబేద్కర్ సతీమణి అశ్విని, బరిలోకి దింపేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ముగ్గురిలో ఎవరికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తుందోనని చూడాలి. ఏది ఏమైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయంతో ఈ ఉత్కంఠ పోరుకు తెరపడనుంది.

# గుండె వైద్య నిపుణునికి సన్మానం

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కేంద్రం నెహ్రూ నగర్ స్తంభాద్రి ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. సోమవారం అంతర్జాతీయ గుండె దినోత్సవ సందర్భంగా సోమవారం స్తంభాద్రి హాస్పిటల్ లోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి మరియు రుద్ర



వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలియజేసి, తమ సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహిస్తూ 266 మందికి గుండె సంబంధిత రోగాలు రాకుండా కాపాడినందుకు అభినందించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని డాక్టర్ హర్ష తేజను అభినందించినారు.

# ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన పర్ణశాల శ్రీలక్ష్మీఅమ్మవారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం దుమ్ముగూడెం మండలం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడవ రోజు అయిన శ్రీ లక్ష్మి అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చనలో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. తదుపరి గ్రామంలో గల చిన్నారి విద్యార్థులను ఆలయంలోకి తీసుకునివచ్చి లక్ష్మి అమ్మవారి అర్చన చేసి వారికి అమ్మవారి కానుకగా వారి చదువులు సక్రమంగా మంచిగా జరిగే విధంగా ఆశీర్వదిస్తూ వారికి పుస్తకము, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కోటి విష్ణు వర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీలక్ష్మి అమ్మవారు నేడు శ్రీ వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# పిల్లల వైద్యశిబిరం విజయవంతం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుమ్ముగూడెం నందు స్వస్థనారి శక్తు పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ క్రాప విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పిల్లలకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది. వ్యాధి తీవ్రత ఎక్కువ ఉన్న వారిని మెరుగైన వైద్యం కోసం ఏరియా హాస్పిటల్ భద్రాచలంకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు పోరాడదాం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం అడవిరామవరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ ... మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అడవి రామవరం గ్రామంలో సున్నం వీరభద్రం అధ్యక్షతన ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ ... కులం మతం అంటరానితనం అరాచకాలు లేని సమాజం కోసం పోరాడుదామని జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం



పోరాడాలని, మహిళలకి విద్య ఓటు హక్కు పురుషులతోపాటు మహిళలకు సమాన హక్కు కావాలని పోరాడుదామని అన్నారు. ఈ దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పాసిస్తు విధానాలకు వ్యతిరేకంగా దోపిడీ దోపిడీ లేని సమాజం కోసం పోరాడుదాం అని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియం ముదిరాజు, రాధా తిరుపతిరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదీపిక మృతదేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ సభ్యులు కుంజా కొండయ్య కుమార్తె కుంజా ప్రియదీపిక అకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నేతలు పార్థివదేహానికి పూలదండ వేసి నివాళీలు అర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ వర్గ నాయకుడు మానే రామకృష్ణ, పార్టీ మండల కన్వినర్ కణితి రాముడు, కో.కన్వినర్



ఎం.డీ.జానిపాషా, పీఏసీఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, రావులపల్లి పృధ్వి, లంక శివ, మాజీ సర్పంచ్ కాటేబోయిన వెంకటేశ్వర్లు, జిలకర గంగరాజు, సాయి, కాటేబోయిన శ్రీను, కుంజా నాగేశ్వరరావు ,తదితరులుపాల్గొన్నారు.

# న్యాయవాది శ్రీరామగిరి పుల్లయ్య మృతిపట్ల దిగ్భ్రాంతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది శ్రీరామగిరి పుల్లయ్య మృతి పట్ల భద్రాచలం బార్ అసోసియేషన్ తరపున తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి సభ జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. శ్రీ రామగిరి పుల్లయ్య మరణం న్యాయవాద వర్గానికి తీరని లోటని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. వారు న్యాయ వృత్తిలో ఎంతో అనుభవాన్ని, గౌరవాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు కే విద్యాసాగర్ ,



గోడపర్తి నాగరాజు, కె. శ్రీమన్నారాయణ, ఆర్ జయరాజు, పేరాల నాగరాజు, దన్నాన రాము, బి అరుణ్ చంద్, టి లలిత, అవులూరి సత్యనారాయణ, పడిసిరి శ్రీనివాస్ , సాధన పల్లి సతీష్, సంధ్య, కార్తీక్, బి రామకృష్ణ, కే రాంబాబు, రవితేజ, వి. సురేష్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని దివ్యాంగురాలు అవి మనిషా రాణి స్కూల్ ఫీజులని మొత్తం 7000 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్ బాబు సెక్రెటరీ దుర్గా నాగేశ్వరావు కోశాధికారి కృష్ణమూర్తి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లతో ఆశలు తారుమారు

## - రాజకీయ భవిష్యత్తుపై సమాలోచనలో పడ్డ నాయకులు

## - వార్డులో లాటరీ లో అన్ రిజర్వుడ్ సీట్లే ఎక్కువ

బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ జీవో నెంబర్ 9 జారీ చేయడం, ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, జిల్లా పరిషత్ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రతిపాదించడం ఇవన్నీ ఒకటి రెండు రోజుల్లో చకచకా జరిగిపోవడంతో అప్పటివరకు సీటు తమకేనని ఆశపడిన ఆశావాహులను తీవ్ర నిరాశకు గురి చేసింది. రాష్ట్ర హైకోర్టులో రిజర్వేషన్ల విషయమై జారీ చేసిన జీవోపై విచారణ కొనసాగుతున్నప్పటికీ ఎన్నికల సంఘం ప్రకటించిన రిజర్వేషన్లు మాత్రం ఆశావాహులకు మింగుడు పడటం లేదు. కొందరు నాయకులు వివిధ పార్టీలలో మొదటి నుండి క్రియాశీలకంగా పని చేస్తూ స్థానిక సంస్థల్లో పోటీ చేసి పదవులను దక్కించుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో రిజర్వేషన్లు ప్రకటించగానే చూసిన ఆశావాహులు ఒక్క సారిగా ముక్కుపై వేలేసుకున్నారు. అంచనాలు, పరిస్థితులు ఆశావాహులను రిజర్వేషన్లు తారుమారు చేశాయి. ముఖ్యంగా జనరల్ కేటగిరికి చెందిన ఆశావాహుల పరిస్థితి అయోమయంలో పడింది. శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలను అంటిపెట్టుకొని అంతో ఇంతో ఖర్చు పెట్టుకుని అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తూ రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఆశించిన వారు డీలా పడిపోయారు. ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్లు అమలు చేస్తే పరిస్థితి ఏంటని ఆలోచనలో పడ్డారు. అనుకున్నామని జరగవు అన్ని, అనుకోలేదని ఆగవు కొన్ని..జరిగేవన్నీ మంచికని... అనుకోవడమే మనిషి పని. అనుకొని తీరాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఆశల పల్లకిలో ఊరేగుతున్న నాయకులది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి.. మాకు పదవులను తీసుకొస్తాయి.. అని ఆశలు పెట్టుకున్న నాయకులను రిజర్వేషన్లు కోలుకోని దెబ్బతీశాయి. దీనితో తలచినదే జరిగినదా.. దైవం ఎందులకు.. జరిగినదే తలచితివా.. శాంతి లేదు నీకు అన్నట్లుగా పరిస్థితి మారింది. జనరల్ కేటగిరిలో ఆశలు పెట్టుకున్న వారిని బీసీ కేటగిరి దెబ్బతీస్తే, బీసీ కేటగిరిలో పెట్టుకున్న వారిని ఎస్సీ, ఎస్టీ కోటాలు దెబ్బతీశాయి. దీంతో అనుకున్న దొక్కటి.. అయినది ఒక్కటి.. బొల్తా కొట్టావులే బుల్బుల్ పిట్ట అన్నట్టుగా తయారైంది బెడిసి కొట్టిన నాయకుల పరిస్థితి. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే వ్యూహాలు రచించుకొని గ్రామీణ ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు చేస్తూ ఆర్థికంగా జేబులోంచి ఖర్చు పెడుతూ ప్రజల్లో తమ ప్రతిష్టను నిలబెట్టుకోవడం ఒక వైపు, అగ్ర నాయకుల చుట్టూ తిరుగుతూ వారి కనుసన్నల్లో ఉంటూ వారికి పగలు రాత్రి ఊగిడం చేస్తూ టికెట్ల విషయంలో తేడా రాకుండా చూసుకోవడం మరో వైపు, అంతా సవ్యంగానే జరిగిన రిజర్వేషన్లకు దగ్గరికి వచ్చేసరికి అంతా తారుమారైయింది. దీనితో కలయిదని.. నిజమిదని తెలియదులే బ్రతికింతేనులే.. అన్న చందంగా మారింది ఆశావాహుల పరిస్థితి. ఎవరికి ఎవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక...ఏ దారి ఎటు పోతుందో ఎవరినీ అడగక.. అన్న రీతిలో కేటగిరీలు తారుమారు అయ్యాయి. దీంతో ఆశలు గల్లంతయ్యాయి.కొంతమంది ఆశావాహులు కేటగిరీలతో సంబంధం లేకుండా పోటీలో నిలిచేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఎవరు వరిలో నిలుస్తారో ఎవరు సపోర్ట్ చేస్తారో తేలాల్సి ఉంది.

# కాంట్రాక్టర్లకు కార్మికులకు లాభాల వాటా జిఎస్టితో చెల్లించాలీ : టియుసిఐ

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:




ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు జిఎం మీసం కృష్ణయ్యకు వినతి పత్రం అందజేసిన ప్రతినిధి బృందం అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పండగ దగ్గర ఉన్న ఇంకా ఎకౌంట్లో జమ చేయలేదని అన్నారు. పర్మినెంట్ కార్మికులకు ఈరోజు లాభాల వాటా వారి యొక్క ఎకౌంటులలో జమ అయిందన్నారు. కాంట్రాక్టర్లు కూడా కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే బోనస్ లో జీఎస్టీ యాడ్ అవుతుంది ఇవి మా చేతు నుండి పెట్టుకోవాల్సి వస్తుంది కంపెనీ వేసిన మేము వేయమని వాళ్ళు తెలియజేస్తున్నారు కాబట్టి ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించి కార్మికులు పండుగ జరుపుకునే విధంగా వారి అకౌంట్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వినెన్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రాజేష్, రెడ్డి బోయిన గోపి, గుమ్మడి శివ, రవీందర్, శ్రీనివాస్ సుందర్ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు ఏరియాలో ఘనంగా ఫ్యామిలీ డే అండ్ సద్దుల బతుకమ్మ సంబురాలు





**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బ్లాక్ డైమండ్ స్టేడియం, జెకె కాలనీ నందు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఏరియా జిఎం శ్రీ వి.కృష్ణయ్య గారు , సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి.రమ గారు పాల్గొనారు. తదుపరి వారు జ్యోతి ప్రజ్వలన చేసి గౌరీ పూజ నిర్వాహించి సద్దుల బతుకమ్మ పండుగను సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, అభయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ బతుకమ్మపాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగను మంచి అహల్లాద వాతావరణంలో జరుపుకోవటానికి మరియు గ్రౌండ్ ఆవరణలో బతుకమ్మలను నిమజ్జనానికి తాత్కాలిక నీటి కొలను ఏర్పాట్లను చేయడమైనదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కార్మిక కుటుంబాల మహిళలలు తమతో సద్దుల బతుకమ్మలను తీసుకోని వచ్చి ఈ పండుగలో పాల్గొన్నారు. బతుకమ్మలను తిసుకవచ్చిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సొలేషన్ ద్వారా ఎంపికైన వారికి నగదు బహుమతులను ఇవ్వటం జరిగినది. హాజరైన మహిళల ఆధ్వర్యంలో ఆటాపాట కార్యక్రమాలు నిర్వహించారు.

# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి సత్యవతి

**ఖమ్మం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**





అధికార పార్టీ నాయకులు,వారి ప్రోద్భలంతో పోలీసుల వేధింపులకు తాళలేక గిరిజనుడు, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రవి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర,కందాళ, చంద్రావతి తదితర ప్రముఖులు బానోత్ రవిని సోమవారం రాత్రి పరామర్శించారు.ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం తిరుమలాయిపాలెం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రవి సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. దీనిని గమనించిన స్థానికులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతిలు హుటాహుటిన ఖమ్మంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి చేరుకుని రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ..కాంగ్రెస్ నాయకులు, పోలీసుల అరాచకత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు.అక్రమాలు,అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులకు వెంటనే స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు.తమతో పాటు, బీఆర్ఎస్ పార్టీ రవికి కొండంత అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.రవికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.

# కార్పొరేషన్‌లో పనిచేసి యువతకు ఆదర్శంగా.. మురళి, సింధు

**- గణంగా సన్మంచిన కమిషనర్**

**- కష్టాల మధ్య విజయాన్ని సాధించిన మురళి, సింధు విజయమే గర్వకారణం**






**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 29:**

ఖమ్మం నగరపాలక సంస్థలో ప్రతిభతో పనిచేస్తూ రాష్ట్ర గ్రూప్-1లో ఎంపిక అయిన నెల్లూరి సింధు మరియు మద్దినేని మురళి ను మున్సిపల్ కమిషనర్ గారు ఈరోజు ఘనంగా సన్మానించారు. వారిని శాలువా కప్పి, స్వీట్లు తినిపించి, అభినందనలు తెలిపారు.కమిషనర్ మాట్లాడుతూ మన ఖమ్మం కార్పొరేషన్‌లో ఉన్న ప్రతిభను ఈ రోజు రాష్ట్రానికి చూపించిన సింధు, మురళి విజయం గర్వకారణం. కష్టపడి చదివితే, ధైర్యం చూపితే ఎవరైనా అత్యున్నత స్థానాలను చేరుకోగలరు. యువత ఈ కథనాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.మురళి జీవితమే ఒక జీవితాంత స్ఫూర్తి. ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి ఈ కథనాన్ని చదివి, కష్టపడితే ప్రతిభ ఏకకాలంలో పూలమవుతుందని తెలుసుకోవాలి. పేదరికం అడ్డంకి కాదు.సింధు కృషి, పట్టుదల, నిబద్ధతతో తన ప్రతిభను చూపింది. ఈ కథనాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి. కష్టపడితే ఎవరు కావాలన్నా విజయాన్ని సాధించగలరు అని కమిషనర్ అభినందించారు.చిన్న వయసులో తండ్రిని కోల్పోయి, అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిని చూసుకుంటూ మురళి చదువులో ముందుకు సాగాడు. ఇంటి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇళ్ళు అమ్మకానికి పెట్టాల్సి వచ్చినా, వెనక్కి తగ్గకుండా ప్రతి ప్రయత్నంలో తన ప్రతిభను చూపిస్తూ, 2018 నుంచి వరుసగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. వార్డ్ ఆఫీసర్ నెల్లూరి సింధు కూడా రాష్ట్ర గ్రూప్-1లో ఎంపిక కావడం ద్వారా ప్రతిభను ప్రదర్శించగా, యువతకు ఆదర్శంగా నిలిచింది.యువతకు స్ఫూర్తిమురళి, సింధు విజయంతో ఖమ్మం కార్పొరేషన్‌లో సంతోషకర వాతావరణం నెలకొంది. సహోద్యోగులు, అధికారులు, ప్రజలు వీరి కృషిని ప్రశంసిస్తూ, పేదరికం, సమస్యలు, సమస్యలంటే అడ్డంకి కాదు.. కష్టపడితే ప్రతి ఒక్కరు ఆకాశానికి చేరతారు అని అభిప్రాయపడ్డారు.వీరి విజయకథ ఇప్పుడు నగరంలో యువత కోసం ఒక స్పష్టమైన ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచింది. కష్టపడి, పట్టుదలతో సాధించిన ప్రతిభను చూసి, ఖమ్మం యువతలో ఉత్సాహం, విశ్వాసం పెరుగుతోంది.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం..

**- ఖమ్మంలో ఘన ప్రజావాణి కార్యక్రమం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 29:**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు తక్షణ పరిష్కారాలను అందించడానికి ఈరోజు ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ తో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమం మొత్తం మూడు కేంద్రాల్లో జరిగింది. కొత్త మున్సిపల్ కార్యాలయం, నార్త్ జోన్ - బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం, సౌత్ జోన్ - పాత మున్సిపల్ కార్యాలయం. ఈ కేంద్రాల్లో ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కమిషనర్ స్వయంగా సంబంధిత విభాగాధిపతులతో చర్చలు జరిపి తక్షణ చర్యలకు సూచనలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో నీటి సమస్యలు, రోడ్డు మరమ్మత్తులు, డస్ట్/సానిటేషన్ సమస్యలు, స్ట్రీట్ లైటింగ్ సమస్యలు వంటి ఫిర్యాదులు ప్రధానంగా వచ్చినవి. మొత్తం 29 అప్లికేషన్స్ ఈ కార్యక్రమంలో స్వీకరించబడ్డాయి. కార్యక్రమంలో వార్డు అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది కలిసి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని కమిషనర్ సూచించారు. ఆయన చెప్పారు ప్రతి ఫిర్యాదు, అభ్యర్థనను గౌరవిస్తూ, తక్షణమే పరిష్కారం చూపించడం మన ప్రాధాన్యం. ఖమ్మం నగరాన్ని మరింత సౌకర్యవంతంగా, జీవించదగిన నగరంగా మార్చడమే మన లక్ష్యం. ప్రజావాణి కార్యక్రమం ద్వారా నగరవాసులు తమ సమస్యలను నేరుగా కమిషనర్ మరియు సంబంధిత అధికారులకు తెలియజేసి, తక్షణమే పరిష్కారం పొందే అవకాశం కల్పించబడింది. ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం, సాంకేతిక సహకారం, సానిటేషన్, రోడ్డు, నీటి సమస్యల పరిష్కారంలో కొత్త చైతన్యాన్ని తీసుకొచ్చిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# అంబరాన్ని అంటినా బతుకమ్మ వేడుకలు

**ఆళ్లపల్లి 29 సెప్టెంబర్ ప్రభాతవార్త:**

తెలంగాణ లో దసరా పండగ అంటేనే బతుకమ్మల పండగ అని ప్రకృతితో మమేకమైన ఈ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తుంది ఈ పండగ అంటే తెలంగాణ ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో ఊరువాడ పల్లె పట్టణ ప్రాంతాలు కుల మత వర్గ వృత్తి ప్రాంతీయ సాంప్రదాయాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో బంధువులు అక్కలు, బావలు ఇంటి ఆడబిడ్డలు ఎంతో ఆప్యాయంగా జరుపుకునే పండగ సందడి బతుకమ్మ సందడి మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో ఆడబిడ్డలు ఒక్క పొద్దులతో రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మని తయారుచేసి ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ దసరా పండగ దుర్గాష్టమి నాడు తొమ్మిది రోజులు ఆడబిడ్డలు ప్రకృతి ఒడిలో మమేకమై పూలను పూజించుకుంటూ బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ కుటుంబంలో ఉన్న ఆడబిడ్డలు చిన్న పెద్ద తేడా లేకుండామొత్తం పాల్గొని ఈ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. తిరోక్కపూలతో రంగురంగులతో బతుకమ్మని పేర్చి ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకునే ఆడబిడ్డల పండగ ఆటల నృత్యాలతో పాటలతో ఆడుతూ చివరి దశకు ఆడబిడ్డలు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని ప్రసాదాలు పంచి బతుకమ్మలను వాగులో నిమగ్నం చేసి ముగిస్తారు..

